ప్రజాశక్తి
గురువారం 8 మే 2025 8 పేజీలు
గుంటూరు పల్నాడు

నీటి మీటర్లపై గరం..గరం

- కార్పొరేషన్ కౌన్సిల్ భేటి వాడీవేడి చర్చ
- ప్రతిపాదించిన ఎమ్మెల్యే మాధవి మద్దతిచ్చిన రామాంజనేయులు
- వ్యతిరేకించిన ఎమ్మెల్యే నశీర్, వైసిపి కార్పొరేటర్లు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

మేయర్ కోవెలమూడి రవీంద్ర అధ్యక్షతన బుధవారం నిర్వహించిన గుంటూరు నగరపాలక సంస్థ సాధారణ కౌన్సిల్ సమావేశం వాడీవేడిగా జరిగింది. ప్రశ్నలు అడిగిన ప్రతి సభ్యునికి రాతపూర్వక సమాధానాలు ఇవ్వాలని అధికారులను మేయర్ ఆదేశించారు. సభ్యులు మాట్లాడే అన్ని అంశాలను నమోదు చేయాలన్నారు. నగరంలో జరిగే ప్రతి అధికారిక అభివృద్ధి పని శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలకు స్థానిక కార్పొరేటర్‌తో పాటు, ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులకు ఆహ్వానం ఉండాలన్నారు. స్థానిక సమస్యల పరిష్కారానికి డివిజన్ల కార్పొరేటర్లు, అధికారులతో వాట్సప్ గ్రూప్ ఏర్పాటు చేసి, స్థానిక సమస్యలను కార్పొరేటర్లు గ్రూప్‌లో పోస్ట్ చేయవచ్చని, అధికారులు సంబంధిత సమస్యల పరిష్కార చర్యలను కూడా గ్రూప్‌లోనే తెలియజేయాలని అన్నారు.

అంతకు ముందు వివిధ అంశాలపై జరిగిన చర్చల్లో సమస్యల పరిష్కారంపై అధికారులకు అప్పటికప్పుడు తగిన ఆదేశాలిచ్చి వెంటనే పరిష్కారం చూపలన్నారు. విలీన గ్రామాల్లో తాగునీటి సమస్యపై ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు ప్రశ్నించారు. గోరంట్ల నీటి పథకం అసంపూర్తిగా ఉండటం, వేసవిలో నీటి సరఫరాకు జరుగుతున్న ఇబ్బందులను ఆయన ప్రస్తావించారు. నీటి వినియోగంలో అక్రమాలు జరుగుతున్నాయని, పేదలకు నీరు అందక బిందెలు పట్టుకుని రోడ్డుమీదకు వస్తుంటే ధనికులు కార్లు కడుక్కునేందుకు మున్సిపల్ నీటిని వాడుతున్నారని ధ్వజమెత్తారు. ఎమ్మెల్యే గళ్లా మాధవి మాట్లాడుతూ కార్లు కడుక్కోవడంతో పాటు అపార్టుమెంట్లలో స్విమ్మింగ్ పూల్స్‌కు కూడా ▶ 2లో

రెండేళ్లలో శంకర్ విలాస్ బ్రిడ్జి పూర్తి

- కొత్త ప్రతిపాదనలు ఇప్పట్లో సాధ్యం కావు
- ఆర్‌యూబి నిర్మాణంను భవిష్యత్తులో పరిశీలిస్తాం
- నూతన బ్రిడ్జికి శంకుస్థాపన చేసిన కేంద్ర మంత్రి చంద్రశేఖర్

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

శంకుస్థాపన సభలో మాట్లాడుతున్న కేంద్ర మంత్రి చంద్రశేఖర్

అభివృద్ధి కార్యక్రమాలు నిరంతర ప్రక్రియ అని కేంద్ర గ్రామీణాభివృద్ధి, కమ్యూనికేషన్ల సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ అన్నారు. గుంటూరు శంకర్ విలాస్ నూతన బ్రిడ్జినిర్మాణానికి జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి కందుల దుర్గేష్‌తో కలిసి స్థానిక ఎసి కళాశాల వద్ద ఆయన బుధవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి మాట్లాడుతూ అభివృద్ధిని అడ్డుకోవడానికి కొంత మంది లేనిపోని అపోహలు సృష్టిస్తున్నారని, అన్ని అంశాలు పరిగణలోకి తీసుకున్న తరువాతనే ఈ బ్రిడ్జి నిర్మాణానికి పూనుకున్నామని చెప్పారు. ప్రస్తుత బ్రిడ్జి పొడవు ఇంతకుముందు 430 మీటర్లు ఉంటే ఇప్పుడు 930 మీటర్లకు పెంచామన్నారు. హిందూ కాలేజ్ దగ్గర బ్రిడ్జ్ ల్యాండ్ అయితే ట్రాఫిక్ మొత్తం జామ్ అవుతుందని, ఎడమవైపు వెళ్లే వాళ్లకి ఇబ్బందులు ఏర్పడతాయని అన్నారు. నాలుగు లైన్ల బ్రిడ్జితో పాటు జిజిహెచ్ దగ్గర 3 అండర్ పాసులు ఇచ్చామని, ఇప్పుడు ఆర్ యూ బి నిర్మిస్తే ఏదైనా జరగరానిది జరిగితే క్షమించలేని పొరపాటు చేసిన వాళ్లమవుతామని అన్నారు. పైగా వచ్చిన అనుమతులు కాదని కొత్త ప్రతిపాదనలు చేస్తే అసలు అనుమతులకే బ్రేక్ పడుతుందన్నారు. తిరిగి మళ్లీ మంజూరు చేయించడమనేది ఇప్పుడప్పుడే అయ్యే పని కాదన్నారు. కచ్చితంగా రాబోయే రోజుల్లో ఆర్ యు బి నిర్మాణానికి ప్రయత్నిస్తామన్నారు. సర్వీస్ రోడ్ల నిర్మాణానికి, బ్రిడ్జి నిర్మాణానికి అసలు సంబంధమే లేదని, భవిష్యత్తులో అవసరమైతే సర్వీస్ రోడ్లను మళ్లీ నిర్మించుకోవచ్చని అన్నారు. నాలుగు లైన్లకు బదులు ఆరు లైన్లతో వంతెన నిర్మించాలని చాలామంది అంటున్నారని, సిటీ మధ్యలో ఆరు లైన్ల వంతెన కట్టాలంటే రెండు వైపులా భారీగా ఆస్తి నష్టం ఏర్పడవచ్చని, దానిపై ఎవరైనా ప్రశ్నిస్తే అసలు ప్రాజెక్ట్ పూర్తిగా ఆగిపోయే ప్రమాదం ఉందని అన్నారు. ▶ 2లో

మాక్‌డ్రిల్ నిర్వహణలో పోలీసులు

సైరన్ మోగితే ఇలా చేయండి..

గుంటూరు రైల్వేస్టేషన్, బస్టాండ్‌లో పోలీసుల మాక్‌డ్రిల్

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

భారత్-పాకిస్తాన్ సరిహద్దులో నెలకొన్న ప్రత్యేక పరిస్థితుల నేపథ్యంలో అత్యవసర పరిస్థితులు, యుద్ధ సమయాల్లో పౌరులు తీసుకోవాల్సిన జాగ్రత్తలను తెలియజేస్తూ పోలీసులు బుధవారం స్థానిక ఆర్‌టిసి బస్టాండ్, రైల్వే స్టేషన్ల వద్ద మాక్‌డ్రిల్ నిర్వహించారు. జిల్లా అదనపు ఎస్‌పి రమణమూర్తి ఆధ్వర్యంలో గుంటూరు రైల్వే స్టేషన్లోని ఒకటో నంబర్ ప్లాట్‌ఫాంపై మాక్ డ్రిల్‌ను ఎస్‌పి సతీష్‌కుమార్ పరిశీలించారు. మాక్‌డ్రిల్ కోసం వచ్చిన పోలీస్, రెవెన్యూ శాఖ, ఆరోగ్యశాఖ, అగ్నిమాపక శాఖ తదితర అధికారులకు, సిబ్బందికి మాక్‌డ్రిల్ నియమాల గురించి, ఆ సమయంలో వారు చేయాల్సిన పనుల గురించి వివరించారు. మొదటగా మోగిన ప్రమాద హెచ్చరిక సైరన్ ఆధారంగా ప్రత్యేక బలగాల సిబ్బంది సామాన్య పౌరుల వలె స్వీయ రక్షణ కొరకు అకస్మాత్తుగా కింద పడుకుని పెద్ద శబ్దాలను తట్టుకోవడానికి వారి రెండు చేతులతో రెండు చెవులను మూసుకుని, కదలకుండా బోర్లా పడుకున్నారు. కొంచెం దూరంలో ఘటనలో గాయపడిన వారికి చికిత్స అందించటం కోసం అత్యవసర వైద్య సేవల సిబ్బంది వారిని అంబులెన్స్‌లోకి తీసుకువెళ్లారు. వెంటనే ప్రమాదకర వస్తువులు, పేలుడు పదార్థాలను కనిపెట్టే బాంబు నిర్వీర్య బృందం రంగంలోకి దిగి ఘటన జరిగిన పరిసర ప్రాంతాల్లో విస్తృత తనిఖీలు చేపట్టి, దొరికిన పేలుడు పదార్థాలను నిర్వీర్యం చేశారు. మాక్ డ్రిల్‌లో ప్రయాణికులు, పౌరులు కూడా ఉత్సాహంగా పాల్గొన్నారు. అదనపు ఎస్‌పి హనుమంతు, డిఎస్‌పిలు అరవింద్, అక్కేశ్వరరావు, అబ్దుల్ అజీజ్ పాల్గొన్నారు.

కొండమోడు-పేరేచర్ల రహదారికి శంకుస్థాపన

ప్రజాశక్తి-రాజుపాలెం

శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు, ఎమ్మెల్యేలు

కొండమోడు-పేరేచర్ల జాతీయ రహదారికి బుధవారం సాయంత్రం ఎంపి లావు శ్రీకృష్ణదేవరాయలు శంకుస్థాపన చేశారు. నాలుగు లైన్ల జాతీయ రహదారి నిర్మాణం కోసం ఆరేళ్లుగా చేస్తున్న కృషికి ఇప్పటికి మోక్షం దక్కిందని ఎంపీ అన్నారు. ఈ జాతీయ రహదారి నిర్మాణంతో అభివృద్ధికి ఊతం, కనెక్టివిటీ, ప్రజల ప్రయాణం సులువు అవుతుందని చెప్పారు. కొండమోడు - పేరేచర్ల రహదారిని కేంద్ర ప్రభుత్వం వద్ద పట్టుబట్టి సాధించామన్నారు. ఈ రహదారిని జాతీయ రహదారిగా మార్పుచేసి అభివృద్ధి చేయాలని కోరగా కేంద్రం అంగీకరించిందన్నారు. 49.92 కిలోమీటర్ల మేర నాలుగు వరుసలుగా జాతీయ రహదారి అభివృద్ధి కోసం రూ.881.61 కోట్లతో రాజుపాలెం మండలం, రెడ్డిగూడెం వద్ద శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో ఎమ్మెల్యేలు కన్నా లక్ష్మీనారాయణ, యరపతినేని శ్రీనివాసరావు, భాష్యం ప్రవీణ్ పాల్గొన్నారు.

20న దేశ వ్యాప్త సమ్మెలో మున్సిపల్ కార్మికులు

కమిషనర్‌కు సమ్మె నోటీసు అందజేసిన జెఎసి నాయకులు

ప్రజాశక్తి-గుంటూరు

కమిషనర్‌కు సమెమ నోటీసు ఇస్తున్న నాయకులు

దేశవ్యాప్తంగా 20న జరిగే సమ్మెలో గుంటూరు నగరపాలక సంస్థలో పనిచేస్తున్న పారిశుధ్య, ఇంజినీరింగ్ కార్మికులు అందరూ పాల్గొంటున్నారని మున్సిపల్ కార్మిక సంఘాల నాయకుల జెఎసి నాయకులు తెలిపారు. ఈ మేరకు నగర కమిషనర్ పులి శ్రీనివాస్‌కు బుధవారం సమ్మె నోటీసు అందచేశారు. కేంద్రప్రభుత్వం కార్మిక చట్టాలు రద్దుచేసి వాటి స్థానంలో తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని, కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ కార్మికులందర్నీ పర్మినెంట్ చేయాలని, ప్రభుత్వరంగ సంస్థల ప్రైవేటీకరణ ఉపసంహరించుకోవాలని, రిటైర్ అయిన, చనిపోయిన, అనారోగ్యం బారినపడిన కార్మికుల స్థానంలో వారి కుటుంబ సభ్యులకు ఉపాధి కల్పించాలని, వెంటనే పిఆర్సీ విడుదల చేసి వేతనాలు పెంచాలని తదితర డిమాండ్లతో సమ్మె జరుగుతుందని చెప్పారు. కమిషనర్‌ను కలిసిన వారిలో గుంటూరు మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి వరికల్లు రవికుమార్, ఎపి మున్సిపల్ వర్కర్స్ యూనియన్ (ఎఐటియుసి) ప్రధాన కార్యదర్శి కోటా మాల్యాద్రి, ది గుంటూరు జిల్లా మున్సిపల్ ఎంప్లాయీస్ అండ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) జిల్లా ప్రధాన కార్యదర్శి బి.ముత్యాలరావు, నగర అధ్యక్షుడు పూనేపల్లి శ్రీనివాసరావు, ఎఐటియుసి జిల్లా అధ్యక్షులు ఎ.అరుణ్ కుమార్, నగర అధ్యక్షులు అంజిబాబు ఉన్నారు.

పవర్ లిఫ్టింగ్ పోటీల్లో మెరిసిన షానున్

ప్రజాశక్తి - మంగళగిరి

ఉత్తరాఖండ్ డెహ్రా డూన్‌లో మంగళవారం నుండి జరుగుతున్న ఏషియన్ జూనియర్ క్లాసిక్ ఉమెన్ పవర్ లిఫ్టింగ్ ఛాంపియన్ షిప్‌లో భారత దేశం తరఫున పాల్గన్న మదిర షానూన్ 47 కేజీ కేటగిరీలో పాల్గని ఒక సిల్వర్ మెడల్, 3 బ్రాంజ్ మెడల్స్ సాధించారని గుంటూరు జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ అధ్యక్షులు కొమ్మాకుల విజయభాస్కర రావు, ప్రధాన కార్యదర్శి షేక్ సందానిలు బుధవారం తెలిపారు. మధిర షానూన్ ఆంధ్ర ప్రదేశ్ గుంటూరు జిల్లా తెనాలి వాస్తవ్యురాలు, ఈమె తెనాలి క్విక్ ఫిట్నెస్ ఏరినా నందు అంతర్జాతీయ పవర్ లిఫ్టర్, కోచ్ ఘట్టమనేని సాయి రేవతి వద్ద శిక్షణ పొందినట్లుగా తెలిపారు. మెడల్స్ సాధించిన షానున్న పలువురు పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ ప్రతినిధులు అభినందించినట్లుగా తెలిపారు.

డీజిటల్ అరెస్టు పేరిట టోకరా

విశ్రాంత ఉద్యోగి ఖాతా నుంచి రూ.50 లక్షలు స్వాహా

ప్రజాశక్తి తెనాలి

సైబర్ నేరగాళ్ల వలలో ఓ విశ్రాంత ఉద్యోగి పడ్డాడు. డిజిటల్ అరెస్ట్ పేరిట అతని ఖాతా నుండి సైబర్ నేరగాళ్ల రూ. 50 లక్షలకుపైగా దండుకున్నారు. పట్టణ బోస్‌రోడ్డులోని మధువని అపార్ట్‌మెంట్‌లో నివసించే 80 ఏళ్ల కొడాలి వెంకటసబ్బయ్య సింగరేణి బొగ్గుగనుల అధికారిగా పని చేసి రిటైరయ్యారు. ఇటీవల ఈయనకు అపరిచిత వ్యక్తి ఫోన్ చేసి తాను పోలీసు అధికారినని పరిచయం చేసుకున్నాడు. ఓ ఆర్థిక నేరం కేసు దర్యాప్తులో నిందితుడు 150కుపైగా బ్యాంకు ఖాతాలు తెరిచాడని, అందులో వెంకటసుబ్బయ్య ఖాతా కూడా ఉందని చెప్పాడు. డిజిటల్ అరెస్ట్ చేస్తున్నామని, ఎటూ కదలనీయకుండా చేసి వృద్ధుడి నుండి అన్ని వివరాలు సేకరించాడు. రూ. 50 లక్షలకుపైగా నగదును బ్యాంకు ఖాతా నుండి తమ ఖాతాలకు మళ్లించుకున్నారు. బాధితుడు పోలీసులను ఆశ్రయించటంతో వన్ టౌన్ పోలీసులు బుధవారం రాత్రి కేసు నమోదు చేశారు.

మోకాళ్లపై నిలబడి నిరసన

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

తమ సమస్యలు పరిష్కరించాలని కమ్యూనిటీ హెల్త్ సిబ్బంది చేపట్టిన నిరవధిక సమ్మె బుధవారం 10 వ రోజుకు చేరుకుంది. గత పది రోజులుగా నిరవధిక సమ్మె చేస్తున్నప్పటికీ స్పందించని కూటమివై ప్రభుత్వ వైఖరికి నిరసనగా బుధవారం నల్ల బ్యాడ్జీలు ధరించి గాంధీ పార్క్ ఎదుట ధర్నా నిర్వహించారు. ర్యాలీగా స్టేషన్ రోడ్డు నుండి క్లాక్ టవర్ సెంటర్ లోని అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు. తమ డిమాండ్లను నెరవేర్చాలని, నినాదాలు చేశారు. సమ్మెకు మద్దతు తెలిపిన ఏఐటీయూసీ నాయకులు ఉప్పలపాటి రంగయ్య, గాంధీ స్మారక సమితి అధ్యక్షులు ఈదర గోపీచంద్ మాట్లాడుతూ ఆరోగ్య సిబ్బంది డిమాండ్లను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని తద్వారా పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని కోరారు. పల్నాడు జిల్లా ఎస్ హెచ్ ఓ అసోసియేషన్ నేతలు అనుపమ సాగర్, రాము, మస్తాన్వలి వినోద్ తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశంలో ఆగ్రహావేశాలు

అధికారులపై నిప్పులు చెరిగిన గళ్లా మాధవి

వీధి కుక్కలు పిచ్చికుక్కలుగా మారుతున్నాయి

అనధికార బిల్డింగ్ నిర్మాణాలపై దృష్టి సారించరా?

చిరువ్యాపారులపై ఉద్యోగుల దాష్టికం తగదు

వీధి దీపాలు, చెత్త , డ్రెయినేజీ నిర్వహణపై మండిపాటు

ప్రజాశక్తి-గుంటూరుజిల్లా ప్రతినిధి

తాను ఎన్ని సార్లు చెప్పినా ఏ సమస్య పరిష్కారం కావడం లేదని, కమిషనర్ షో చేస్తూ నగరంలో తిరుగుతున్నారని జనం నవ్వుకుంటున్నారని ఎమ్మెల్యే గళ్ళా మాధవి మండిపడ్డారు. గుంటూరు పశ్చిమ నియోజకవర్గములో వీధి దీపాలు, చెత్తనిర్వహణ, డ్రైనేజీ నిర్వహణలో మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యం తగదని మాధవి ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం గుంటూరు నగర పాలక సంస్థ సాధారణ కౌన్సిల్ సమావేశంలో అధికారులపై నిప్పులు చెరిగారు. ప్రధానంగా వీధి కుక్కలు, డ్రైనేజీ, చెత్త , వీధి దీపాలు, ప్లాస్టిక్ నియంత్రణ, పార్కుల అభివృద్ధి, ఎల్.ఈ.డి బోర్డుల ఏర్పాటు, అనధికార బిల్డింగ్ నిర్మాణాల పై చర్యలు, అర్బన్ ప్రైమరీ హెల్త్ కేర్ సెంటర్లు, వీధి వ్యాపారుల పట్ల మున్సిపల్ సిబ్బంది దురుసు ప్రవర్తన వంటి అంశాలను ఎమ్మెల్యే గళ్ళా మాధవి సభలో ప్రస్తావించారు. వీధి కుక్కల కట్టడి గురించి తాను ప్రశ్నిస్తే అధికారులు ఇస్తున్న సమాధానాలు వారి అవగాహన రాహిత్యానికి నిదర్శనంగా ఉన్నాయన్నారు. వీధుల్లో కుక్కలు దాడి చేస్తుంటే దానిని అరికట్టమని నేను చెబితే, సంతానాన్ని అరికడతామని చెప్పటం ఏమిటని ఆగ్రహం వ్యక్తం చేశారు. వీధి కుక్కలు పిచ్చి కుక్కలుగా మారుతున్నాయన్నారు. నెల రోజుల క్రితం ఒక చిన్నారి కుక్కల దాడిలో చనిపోతే చర్యలు లేవన్నారు. ఇటీవల ఒకేసారి 24 మంది మీద కుక్క దాడి చేసి గాయపరిచినా స్పందనలేదన్నారు. కుక్కల సమస్యలను తాను అసెంబ్లీలో ప్రస్తావించానని అలాగే కౌన్సిల్ దృష్టికి పలుమార్లు తెచ్చినా కూడా ఎటువంటి మార్పులు కనిపించడం లేదన్నారు. నగర కమిషనర్ ఉదయాన్నే పలువార్డుల్లో తిరిగినా కూడా ఎక్కడ పరిష్కారం దొరకని పరిస్థితి ఉందన్నారు. ప్లాస్టిక్ నియంత్రణ, ఖాళీ స్థలాలు, వెండిగ్ జోన్ వంటి వాటి మీద ఒక చర్చ జరిగే కార్యక్రమం రూపొందించాలని, నగరంలో ఎక్కడా కూడా ప్లాస్టిక్ నియంత్రణ అమలు జరుగుతున్నట్లు కనిపించడం లేదన్నారు. వ్యాపారులకు ఎక్కడా కూడా కనీసం నోటీసు ఇచ్చిన పరిస్థితి కనిపించడం లేదన్నారు. కాల్వలో నీరు నిలిచిపోయినప్పుడు తొలగించే చెత్తలో అధిక భాగం ప్లాస్టిక్ ఉండటం అత్యంత బాధాకరం అన్నారు. తమ నియోజకవర్గంలో చాలా ప్రాంతాల్లో నియోజకవర్గంలో అనేక చోట్ల విధి దీపాలు వెలగడం లేదు గుజ్జనగుండ్లలో, బృందావన్ గార్డెన్స్, కలెక్టరేట్ వంటి ప్రధాన కూడళ్లలో కూడా లైట్లు వెలగడం లేదు దీని వలన అసాంఘిక కార్యకలాపాలకు కూడా ఇవి అడ్డాలు గా మారుతున్నాయన్నారు. గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రికి జిల్లా నలుమూలల నుండే కాకుండా, రాష్ట్రవ్యాప్తంగా అనేక ప్రాంతాల నుండి ప్రజలు వస్తున్నా అర్బన్ ప్రైమరీ హెల్త్ కేర్ సెంటర్లు ఏర్పాటుకు అధికారులు చర్యలు తీసుకోవడం లేదన్నారు. చిరు వ్యాపారులను కట్టడి పేరుతో కార్పొరేషన్ ఉద్యోగులు వారిపై దాష్టికానికి పాల్పడుతున్నారని ఆమె తీవ్రంగా దుయ్యబట్టారు. ఆమె ఆరోపణలకు స్పందించిన మేయర్ కోవెలమూడి రవీంద్ర ఈనెల 20న కుక్కల సమస్యపై విస్తృత సమావేశం ఏర్పాటు చేస్తామన్నారు.

మాట్లాడుతున్న గళ్లా మాధవి

రెండేళ్లలో శంకర్ విలాస్ బ్రిడ్జి పూర్తి

(మొదటి పేజీ తరువాయి)

ఇన్నర్ రింగ్ రోడ్డులో ఉన్న నిర్మాణాలు తొలగిస్తే ఇన్నర్ రింగ్ రోడ్డు మూడోదశ రహదారి నిర్మాణం కూడా మొదలు పెట్టవచ్చని, ఇప్పటికే మంజూరు చేయించుకున్న నాలుగైదు బ్రిడ్జిల నిర్మాణాలు కూడా రాబోయే రెండు మూడేళ్లలో పూర్తి చేస్తామని చెప్పారు. శంకర్ విలాస్ బ్రిడ్జ నిర్మాణానికి మూడేళ్ల సమయం పడుతుందని చాలామంది అపోహాలు సృష్టిస్తున్నారని, ఒక గుంటూరులోనే కాదు ఏపీలోనే అత్యంత వేగవంతంగా నిర్మితమయ్యే వంతెనగా శంకర్ విలాస్ ప్రజలు పూర్తి చేసి చూపిస్తామని ఉద్ఘాటించారు. నిర్మాణ విషయాల్లో ఏ ఒక్క పొరపాటు గాని తప్పు గాని జరగకుండా చూసుకోవాల్సిన బాధ్యత అధికారులపై పెడుతున్నామని, ప్రతి నిర్మాణం ప్రతి అంశంలోనూ జాగ్రత్తగా దృష్టి పెట్టి ముందుకెళ్లాలని కోరారు. తాను తల తెగినా తప్పు చేయనన్నారు. గుంటూరు నగర రహదారులకు మధ్యన మసీదులు, చర్చీలు, దేవాలయాలు నిర్మాణమై ఉన్నాయని, అందరూ పెద్ద మనసు చేసుకొని వాటి తొలగింపుకు సహకరించాలని కోరారు.

జిల్లా ఇంచార్జ్ మంత్రి అయిన పర్యాటక, సాంస్కృతిక, సినియాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ ఎన్నో సవాళ్లను అధిగమించి గుంటూరులో నూతన హంగులతో రూపుదిద్దుకుంటోన్న శంకర్ విలాస్ వంతెన (ఆర్వోబీ) నిర్మాణం జిల్లా అభివృద్ధికి బాటలు వేయనుందని చెప్పారు. దీర్ఘకాలిక ప్రయోజనాల నేపథ్యంలో నిర్మించిన శంకర్ విలాస్ బ్రిడ్జికి సహకరించిన బాధితులకు ప్రత్యామ్నాయం చూపించాల్సిన అవసరముందన్నారు. బాధితుల జీవనోపాధికి ఇబ్బంది లేకుండా అవకాశం కల్పించాలని సూచించారు. ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ శంకర విలాస్ బ్రిడ్జి అంటే తనకెంటే ఇష్టమని, విద్యార్థి నాయకునిగా, వామపక్ష భావాలు కలిగి ఎన్నో పోరాటాలు చేసిన సంఘటనలకు ప్రత్యక్ష సాక్ష్యం శంకర్ విలాస్ బ్రిడ్జి అని అన్నారు. గుంటూరు నగరాభివృద్ధికి ప్రతి ఒక్కరు సహాయ సహకారాలు అందించాలని కోరారు. అనంతరం ఎమ్మెల్యే మహమ్మద్ నసీర్ అహ్మద్, గళ్లా మాధవి, నక్కా ఆనందబాబు, తెనాలి శ్రావణ్ కుమార్, బి.రామాంజనేయులు మాట్లాడారు. నిర్మాణాన్ని 24 నెలల్లో పూర్తి చేయటానికి అధికార యంత్రాంగం, ఇంజినీర్లు, కాంట్రాక్టర్లు దృష్టి పెట్టాలన్నారు. బ్రిడ్జిని సిఎం చంద్రబాబుతో ప్రారంభోత్సవం చేయిస్తామన్నారు. కార్యక్రమంలో జెడ్పి ఛైర్‌పర్సన్ హెనీ క్రిస్టినా, జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి, మేయర్ కోవెలమూడి రవీంద్ర, సత్తెనపల్లి ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ, బిజెపి నాయకులు జయప్రకాష్ నారాయణ, కమిషనర్ పులి శ్రీనివాసులు, మాదిగ కార్పొరేషన్ ఛైర్‌పర్సన్ ఉండవల్లి శ్రీదేవి, రాష్ట్ర టెక్నాలజీ సర్వీసెస్ ఛైర్మన్ మన్నవ మోహన కృష్ణ , ఇండస్ట్రియల్ కార్పొరేషన్ ఛైర్మన్ డెగల ప్రభాకర్, లిడ్ క్యాప్ ఛైర్మన్ పిల్లి మాణిక్యాలరావు, జనసేన జిల్లా అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావు , బిజెపి జిల్లా అధ్యక్షులు తిరుపతిరావు, కార్పొరేటర్లు పాల్గొన్నారు.

నీటి మీటర్లపై గరం..గరం

(మొదటి పేజీ తరువాయి)

తాగునీటిని వాడుతున్నారని అన్నారు. ఇందుకు మోటార్లకు మీటర్లు పెట్టాలన్నారు. నీటి వినియోగంపై నియంత్రణ ఉండాలన్నారు. తాగునీటిని ఇతర అవసరాలకు వినియోగించే పద్ధతిని నియంత్రించాలంటే వెంటనే మీటర్లు ఏర్పాటు చేయాలనగా ఇందుకు ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు మద్దతు పలికారు. వైసిపి కార్పొరేటర్లు అభ్యంతరం వ్యక్తం చేశారు. మీటర్లు పెడితే పేదలు భరించలేరని అన్నారు. అపార్టుమెంట్లలో ఇప్పటికే మీటర్లు ఉన్నాయని, వారి వద్ద ఫీజులు తీసుకోకుండా అధికారులు అవినీతికి పాల్పడుతున్నారని కార్పొరేటర్లు రోషన్, అచ్చాల వెంకటరెడ్డి ఆరోపించారు. ఎమ్మెల్యే నశీర్ మాట్లాడుతూ టూటౌన్‌లో మీటర్లు పెడితే ప్రజలు భరిస్తారని వన్‌టౌన్‌లో అంతా పేదలని, అటు మీటర్లు వద్దని చెప్పారు. ఇప్పటికే వీధి కుళాయిలు తొలగించారని, బోర్లు లేకుండా చేశారని, బావులు లేవని, ప్రజలకు కేవలం మునిసిపల్ నీరు మినహా ప్రత్యామ్నాయం లేదని చెప్పారు. ఈ దశలో మీటర్లు పెడితే భరించలేరన్నారు. అనధికారిక నీటి కుళాయిలను తొలగించాలని లేదా ఫైన్ వేసి రెగ్యులరైజ్ చేయాలని సూచించారు. గుంటూరులో 80 శాతం మంది పేదలున్నారని, మీటర్లను వీరు భరించలేరని చెప్పారు. పలుకుబడి ఉందని గుంటూరులోని జ్యోతిర్మయి అపార్టుమెంట్ వారికి నిబంధనలకు విరుద్ధంగా రిజర్వాయర్ నుంచి 8 అంగుళాల పైపులైను ఏర్పాటు చేశారని, దీనివల్ల 8 డివిజన్ల ప్రజలు ఇబ్బంది పడుతున్నారని అచ్చాల వెంకటరెడ్డి ప్రస్తావించారు. ఈ నిర్ణయం మేయర్ కావటి మనోహర్ హయాంలోనే జరిగిందని టిడిపి సభ్యులు బదులిచ్చారు. అప్పుడు తాము వ్యతిరేకించామని, టిడిపి అధికారంలోకి రాగానే ఇచ్చారని వైసిపి కార్పొరేటర్లు ప్రతిస్పందించారు.

టిడ్కో ఇళ్లకు నీటి సరఫరాపై సుదీర్ఘంగా చర్చ జరిగింది. టిడ్కో ఇళ్ల అప్పగింతలో జాప్యమవుతోందని, కార్పొరేటర్ అయిశెట్టి కనకదుర్గ అన్నారు. పాత గుంటూరు 3వ డివిజన్‌లో 2.71 ఎకరాల స్థలాన్ని ప్రైవేటు వ్యక్తులు ఆక్రమించారని కార్పొరేటర్ పోలవరపు జ్యోతి తెలిపారు. దీనిని తాము స్వయంగా పరిశీలించి నిర్ణయం తీసుకుంటామని మేయర్ చెప్పారు. నగరంలో పారిశుధ్య వ్యవస్థ సరిగా లేదని పలువురు కార్పొరేటర్లు, ఎమ్మెల్యేలు ధ్వజమెత్తారు. కాల్వల్లో ప్లాస్టిక్ బాటిల్స్ కుప్పలుగా వస్తున్నాయని మేయర్‌తో పాటు పలువురు సభ్యులు మండిపడ్డారు. పారిశుధ్య సిబ్బందికి రూ.కోట్లు ఖర్చుచేస్తున్నా వారు పనిచేయడం లేదని, పర్యవేక్షణ లోపించిందని అన్నారు. ఎమ్మెల్యే నశీర్ మాట్లాడుతూ కార్పొరేషన్ ఆరోగ్య శాఖ అధికారులు ఎవ్వరూ క్షేత్రస్థాయికి వెళ్లడం లేదన్నారు. పారిశుధ్యంపై ప్రజల్లో అసంతృప్తి ఉందని, ఎక్కడికి వెళ్లినా తమను నిలదీస్తున్నారని తెలిపారు. అక్రమ నిర్మాణాలపై చర్చ జరిగింది. గ్రీన్‌గ్రేస్ అపార్టుమెంట్లకు అనుమతిలేకున్నా 200 ప్లాట్లు నిర్మించారని కార్పొరేటర్ వేములపల్లి శ్రీరాం ప్రసాద్ అన్నారు. ఈ విషయంలో చాలా తప్పులు జరిగాయని కమిషనర్ పులి శ్రీనివాసులు చెప్పారు. నిర్మాణాలు ఆపాలని తాము నోటీసులిస్తే నిర్మాణదారుడు కోర్టుకు వెళ్లారన్నారు. తుది తీర్పునకు లోబడి నిర్మాణాలు కొనసాగించాలని, నిర్మాణాల్లో అక్రమాలున్నట్లు తేలితే మొత్తం కూల్చివేస్తామని, కొనుగోలు దారులకు మొత్తం నష్టపరిహారం నిర్మాణదారుడే చెల్లించాలని కోర్టు షరతులతో కూడిన స్టే ఇచ్చిందని వివరించారు. అక్రమ నిర్మాణం అని తెలిసినా కోనుగోలుదార్లను నిర్మాణదారుడు మభ్య పెడుతున్నారని, ఈ విషయంలో కార్పొరేషన్ అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని కార్పొరేటర్ ఈరంటి వరప్రసాద్‌బాబు కోరారు. ఇన్నర్ రింగ్ రోడ్డులో హ్యాపినెస్టు పేరుతో అనుమతులు లేకుండా నిర్మాణాలు జరుగుతున్నాయన్నారు. మొత్తం 30 ప్రశ్నలపై చర్చ జరిగింది. మరోవైపు అభివృద్ధి పనులకు సంబంధించి 134 ప్రతిపాదనలు, 257 ప్రియాంబుల్స్‌కు సమావేశం ఆమోదం తెలిపింది.

సైన్యం అసమాన పోరాట పటిమకు ప్రతీక ఆపరేషన్ సిందూర్ : జీవీ

ప్రజాశక్తి - వినుకొండ

భారత సైన్యం అసమాన పోరాట పటిమకు ప్రతీక ఆపరేషన్ సిందూర్ అని కొనియాడార్ ప్రభుత్వ చీఫ్ విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు. ఈ సైనిక చర్య ద్వారా త్రివిధ దళాలు ప్రదర్శించిన అసాధారణ ధైర్య సాహసాలు, సమర్థత, నిబద్ధతను హృదయపూర్వకంగా అభినందిస్తున్నట్లు తెలిపారు. ఈ ఆపరేషన్, దేశ భద్రత ను కాపాడేందుకు, శాశ్వతంగా ఉగ్రవాద పీడను వదిలిం చేందుకు చేపట్టిన అత్యంత కీలకమైన చర్యగా అభివర్ణించారాయన. బుధ వారం ఈ మేరకు ఒక పత్రికా ప్రకటనను చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు విడుదల చేశారు భారత సైనికుల అచంచలమైన దేశభక్తి, యుద్ధ సన్నద్ధత గురించి మాటల్లో వర్ణించలేమన్నారు. ఇదే సమయంలో ఆపరేషన్ సిందూర్ ద్వారా, భారత సైన్యం శత్రువులకు గట్టి హెచ్చరిక జారీ చేసినట్లైందన్నారు. భారత సార్వ భౌమత్వంపై ఎవరూ కన్నెత్తి చూడలేరని, ఎక్కడైనా దాక్కున్న ఉగ్రవాదులను వెలికితీసి నిర్మూలించే సామర్థ్యం మన సైన్యానికి ఉందని ఈ దాడితో రుజువు చేశారన్నారు. ఈ ఆపరేషన్ దేశ ప్రజలలో ధైర్యం నింపడమే కాక, అంతర్జాతీయ సమాజంలో భారతదేశ శక్తిని మరింత బలోపేతం చేసిందన్నారు. త్రివిధ దళాధిపతులకు, రాజకీయ నాయకత్వానికి అభినందనలు తెలిపారు. ఈ ఆపరేషన్ విజయవంతం కావడానికి దిశా నిర్దేశం చేసిన ప్రధాని మోదీకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రధానిమంత్రి మోదీ నాయకత్వంలో, భారత్ శక్తివంతమైన శక్తిగా ఎదుగుతోందని ఆపరేషన్ సిందూర్ నిరూపించిందన్నారు.

గన్నవరంలో ధ్వజస్తంభ ప్రతిష్ట

ప్రజాశక్తి - మాచర్ల రూరల్

మాచర్ల మండలం గన్నవరం గ్రామంలో వేంచేసియున్న శ్రీ కోదండరామాలయంలో ధ్వజ స్తంభ ప్రతిష్ట కార్యక్రమాలు బుధ వారం నుండి ప్రారంభమయ్యాయి. ఈనెల 11 తేదీ ధ్వజ స్తంభ స్థాపన నిర్వహించేందుకు గ్రామ పెద్దలు ఏర్పాట్లు చేస్తున్నారు.

బహిరంగ ప్రకటన

మా క్లయింట్లు అయిన (1) శ్రీమతి చిలకలపూడి శారద W/o (లేటు) సూర్యనారాయణ (2) శ్రీ చిలకలపూడి నాగబాబు S/o (లేటు) సూర్యనారాయణ అను వారి సంజాయిషీ పొంది ఈ పత్రికాముఖంగా తెలియజేయునది ఏమనగా -

పల్నాడు జిల్లా, నరసరావుపేట పట్టణంలో ఆవుల సత్రం, సత్తెనపల్లి రోడ్డు, డోర్ నెం. 2-15-182లో నివసిస్తున్న మా క్లయింట్లు చిలకలపూడి శారద (భర్త) సూర్యనారాయణ గారు మరియు వీరి సంతతి శ్రీ చిలకలపూడి నాగబాబు గారికి కలిగిన దస్తావేజు నెం. 7190/2025 నందు నరసరావుపేట మున్సిపల్ పరిధిలోని పాతవార్డు నెం. 2రు, కొత్తవార్డు నెం. 17, ప్రస్తుత వార్డు నెం.1, పాత సర్వే. నెం. 130 లో య.1.53 సెంట్లు, డి.నెం. 372 రు య. 1.82 సెంట్లు వెరశి య.3.55 సెంట్లులో, టి.యస్. నెం. 8, బ్లాక్ నెం. 2/1, పాత అసెస్మెంటు నెం. 01013రు, ప్రస్తుత అసెస్మెంటు నెం. 1024015003రు, డోర్ నెం. 2-15-182లోని దక్షిణ భాగంగా గల ఖాళీ స్థలమునకు హద్దులు.

తూర్పు : మా క్లయింట్ల నిల్వ స్థలము అ. 29లు

దక్షిణం : శ్రీరామ అన్నదాన సత్రము వారి ఆస్థి హద్దు అ. 105లు

పడమర : సత్తెనపల్లి వెళ్లు రోడ్డు అ. 29లు

ఉత్తరం : మా క్లయింట్ల నిల్వ స్థలం అ. 105లు

ఈ హద్దుల మధ్య గల విస్తీర్ణం 338.33 చ.గ. లు కొలిచి చూపవలసినదిగా శ్రీయుత మునిసిపల్ కమీషనర్, నరసరావుపేట గారికి చలానా నెం. 04/2025-26/10151 తేది. 29-04-2025న దాఖలు పరుచుకొనియున్నారు. ఇట్టి కొలత తేది. 08-5-2025 సమయం ఉదయం గం॥ 9-00లకు టౌన్ సర్వేయర్ గారిచే కొలత కొలవబడును. ఇట్టి కొలతపై సంబంధిత వ్యక్తులు ఎవరికైనా ఎటువంటి ఆక్షేపణ లేదా అభ్యంతరములు ఉన్న యెడల అట్టి వారు టౌన్ సర్వేయర్ గారిని గాని, మున్సిపల్ కార్యాలయమునకు గాని తెలియబరచగలరు.

నరసరావుపేట,
తేది. 07-5-2025

సాంబశివరావు కొండా, M.A., L.L.M.,
ఆనందకుమార్.కె., B.Com, L.L. B.
సుబ్బారావు.యం., B.A., L.L.B.
అడ్వకేట్స్,
Ist Floor, Sasi Complex,
Siri Dental Hospital Building,
Old Palnad Bus stand,
Narasaraopet -522 601
Mob : 9440249056.

ఉత్సాహంగా ఒంగోలు జాతి ఎడ్ల బల ప్రదర్శన పోటీలు

ప్రజాశక్తి - చేబ్రోలు : శ్రీ బాలకోటేశ్వర స్వామి ఆలయ ప్రాంగణ వేదికగా వడ్ల మూడిలో ధూళిపాళ్ళ వీరయ్య చౌదరి మెమోరియల్ ఆధ్వర్యంలో జాతీయ స్థాయి ఒంగోలు జాతి వృషభ రాజముల బల ప్రదర్శన కార్యక్రమం బుధవారం ఉత్సా హంగా సాగాయి. ఎడ్ల పోటీలను తిలకించిన పలువురు నేతలు రైతులకు ప్రోత్సా హాలను అందించి అభినందించారు. ఇలాంటి సాంప్రదాయ క్రీడలను ప్రోత్సహించడం ద్వారా మన సంప్రదాయాలను కాపాడుకోవచ్చని అభిప్రాయపడ్డారు. రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్, రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్, రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి, బాపట్ల ఎంపి తేన్నేటి కష్ణ ప్రసాద్, ఆంధ్రప్రదేశ్ ఇండస్ట్రి యల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ (అపిక్) ప్రస్తుత చైర్మన్ ఉండి మాజీ శాసనసభ్యులు మంతెన రామరాజు, గుంటూరు పశ్చిమ శాసనసభ్యులు గల్లా మాధవి, మాజీ జడ్పీ చైర్మన్ బీజేపీ రాష్ట్ర నాయకులు పాతూరి నాగభూషణం, పొన్నూరు శాసన సభ్యులు ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ పాల్గొన్నారు.

వసతి గృహ సంక్షేమ ఉత్తమ అధికారిగా అవార్డు అందుకున్న రాణిమ్మ



మంత్రి వీరాంజనేయ స్వామి చేతులు మీదుగా అవార్డు అందుకుంటున్న రాణిమ్మ

ప్రజాశక్తి -మాచర్ల

మాచర్లలో పట్టణంలోని సోషల్ వెల్ఫేర్ కళాశాల గృహంలో వసతిగృహ సంక్షేమ అధికారిగా పనిచేసే పొంగులూరి రాణిమ్మ, ఉత్తమ రాష్ట్ర ప్రతిభ అవార్డుకు ఎంపికయ్యారు. విజయవాడలోని తుమ్మల కళాక్షేత్రంలో బుధవారం జరిగిన అవార్డుల ప్రధానోత్సవం కార్యక్రమంలో, రాష్ట్ర సంక్షేమశాఖ మంత్రి డాక్టర్ డోలా వీరాంజనేయ స్వామి చేతుల మీదుగా రాణిమ్మ అవార్డును అందుకున్నారు. అవార్డు అందుకున్న రాణిమ్మకు పలువురు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సోషల్ వెల్ఫేర్ ప్రిన్సిపల్ సెక్రటరీ ఎంఎం నాయక్, సోషల్ వెల్ఫేర్ కమిషనర్ లావణ్యవేణి, ట్రైబల్ వెల్ఫేర్ కమిషనర్ సదా భార్గవి, సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ కమిషనర్ ప్రసన్న వెంకటేష్, ట్రైబల్ వెల్ఫేర్ గురుకులం సెక్రెటరి గౌతమి పాల్గొన్నారు.

గోదాములను సరిగా వినియోగించుకోవాలి

సిఇఓ జె.నాగప్రసాద్

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

రైతులు పంటలను నిల్వ చేసుకునేందుకు నిర్మించిన గోదాములను సక్రమంగా వినియోగించుకోవాలని శావల్యాపురం పిఏసిఎస్ సిఇఓ జె.నాగప్రసాద్ అన్నారు.సంఘ కార్యాలయంలో బుధవారం రైతులతో సమావేశం నిర్వహించారు. రైతులు తమ పంటలను సురక్షితంగా నిల్వ చేయడానికి గ్రామీణ ప్రాంతాల్లో నిర్మించిన గోదాములను ఆధునీకరణ చేశామన్నారు. పలు ప్రభుత్వ పథకాల ద్వారా నిర్మితమైన ఈ గోదాములు, పంట కోత అనంతర నష్టాలను తగ్గించడంలో, మంచి ధరలు పొందడంతో పాటు గ్రామీణ ఆహార భద్రతను బలోపేతం చేయడంలో కీలక పాత్ర పోషిస్తున్నాయన్నారు. పంట నిల్వచేసుకుని అనుకూలమైన మార్కెట్ ధరలు వచ్చినప్పుడు అమ్ముకునే వీలుంటుందన్నారు. గోదాములలో ప్రతి రైతు నిల్వ చేసిన పంటలకు సంబంధించి ఖచ్చితమైన రికార్డులు నిర్వహించాలని రైతులకు సులభంగా అందుబాటులో ఉండే విధంగా పారదర్శకతతో కార్యకలా పాలు నిర్వహిస్తామన్నారు. ఇతర అన్ని ప్రభుత్వ శాఖలు గోదాముల వినియోగం, నిర్వహణపై తరచుగా సమీక్ష చేసి, సహకర సంఘాల గోదాములను తీసుకొనేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాల న్నారు. కార్యక్రమంలో సంఘ అధికారి సురేంద్ర, రైతులు పాల్గొన్నారు.

22 పాడి గేదెలు అపహరణ

ప్రజాశక్తి -రెంటచింతల

మండలంలోనే రెంటాల గ్రామానికి చెందిన నలుగురు వ్యక్తులకు సంబంధించిన 22 పాడి గేదెలను అపహరించుకు పోయారు. బుధవారం కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ సిహెచ్. నాగార్జున తెలిపారు. ఈ ఘటన గత నెల 26న జరిగింది. కొట్టంలో కట్టేసిన గేదెలను తాళ్లు తీసి టాటా ఏసీ వాహనంలో ఎక్కించుకొని పిడుగురాళ్ల సమీపంలోనే చిన్న అగ్రహారంకు తరలించారు ఆరు గేదెలను దుర్గి మండలం అడిగొప్పల గ్రామానికి చెందిన వారికి విక్రయించగా వాటిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు ఒక్కో గేదె ఖరీదు రూ.65వేలు దాకా ఉండవచ్చు బాధితులైన కటికల సంసోన్, ఏసోబు, మరియమ్మ, పేరుపోగు అశోక్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

బాధిత కుటుంబాలకు భరోసా సీఎం సహాయ నిధి

ప్రజాశక్తి - వెల్దుర్తి భాధిత కుటుంబాల పాలిట భరోసా సీఎం సహాయ నిధి అని మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి అన్నారు. బుధవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రూ.7లక్షలు విలువ చేసే సీఎంఆర్ఎఫ్ నగదు చెక్కులను బాధితులకు అందజేశారు.

అడ్రస్ మార్పు

Indane
SAFE·RELIABLE·CONVENIENT
IndianOil

గ్యాస్ వినియోగదారులకు గమనిక

డోర్ నెం.1-148, రొంపిచర్ల గ్రామంలో వున్న చిన్నబాబు ఇండేన్ గ్యాస్ ఆఫీస్‌ను డోర్ నెం.1-101/1, గోగులపాడు రోడ్డు ఎదురు వీధిలోకి మార్చబడినది,



చిన్నబాబు ఇండేన్
డోర్ నెం.1-101/1, గోగులపాడు రోడ్డు ఎదురు వీధి, రొంపిచర్ల, పల్నాడుజిల్లా.
98856 47217

చోరీ కేసులో నిందితుడు అరెస్టు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

సమావేశంలో మాట్లాడుతున్న సిఐ చరణ్

పట్టణంలోని ప్రకాష్ నగర్‌లో ఈనెల 2న చోటు చేసు కున్న చోరీ కేసులో నిందితుడైన తెలంగాణలోని సిద్దిపేట జిల్లా కొండపాక మండలం బంధారమ్ గ్రామానికి చెందిన దుద్దె లింగం కేసుతో సంబంధం ఉన్న మరో ముగ్గురు నిందితులను బుధవారం పట్టణంలోని షాలెం నగర్‌లో అరెస్టు చేసినట్లు 1వ పట్టణ సిఐ ఎంవి చరణ్ తెలిపారు. ఈ సందర్భంగా మొదటి పట్టణ పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ. ప్రకాశం జిల్లాకు చెందిన వీఆర్వో శివరామ కృష్ణ రావు ఇంట్లో రాత్రి సమయంలో ఇంటి తాళాలు పగులగొట్టి బంగారు ఆభరణాలు గుర్తు తెలియని వ్యక్తులు చోరీ చేశారన్నారు. బాధితుని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు సిసి పుటేజ్ ద్వారా నిందితులను గుర్తించారు. నిందితుల నుండి బంగారు ఆభరణాలు స్వాధీనం చేసుకున్నారు. ప్రధాన నిందితుడైన కేసును రెండు రోజుల్లో చాకచక్యంగా చేదించిన సిఐ చరణ్, ఎస్ఐ వంశీకృష్ణ, సిబ్బంది వీరాంజనేయులు, మురళీకృష్ణను ఎస్.పి కె.శ్రీనివాసరావు, డిఎస్పి కె.నాగేశ్వరరావు అభినందించారు. నిందితులను కోర్టులో ప్రవేశపెట్టనున్నట్లు తెలిపారు.

200 మందికి ఉచిత వైద్య పరీక్షలు

ప్రజాశక్తి -మాచర్ల రూరల్ : మాచర్ల పట్టణంలోని డాక్టర్ అంజిరెడ్డి హాస్పిటల్‌లో బుధవారం ఉచిత వైద్య శిబిరం జరిగింది. ఈ శిబిరంలో 200 మందికి ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఈసీజీ, రక్త పరీక్షలు నిర్వహించారు. ఈ సంద ర్భంగా డాక్టర్ లోకిరెడ్డి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ ఇప్పటివరకు ఆరోగ్యశ్రీ, ఈహెచ్ ఎస్, ద్వారా ఉచితంగా ఆరోగ్య సేవలు అందించినట్లు తెలిపారు. ఇప్పటినుండి ఈఎస్ఐ కార్డు ఉన్నవారికి కూడా ఉచితంగా వైద్య సేవలు అందించనున్నట్లు ఆయన తెలిపారు. శిబిరంలో డాక్టర్ నవీన్, డాక్టర్ సాయి,డాక్టర్ భరత్,డాక్టర్ ప్రియాంక పాల్గొన్నారు.

రాగూర్, అల్లూరి చిత్రపటాలకు నివాళి అర్పిస్తున్న సుబ్బరత్నమ్మ, విద్యార్థులు

లైబ్రరీలో ఠాగూర్, అల్లూరికి నివాళి

ప్రజాశక్తి-గుంటూరు

రవీంద్రనాథ్ టాగూర్ జయంతి, మణ్యం వీరుడు అల్లూరి సీతారామరాజు వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటాలకు స్థానిక అరండల్‌పేటలోని జిల్లా గ్రంధాలయంలో ఉమ్మడి గుంటూరు జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి వంకదారి సుబ్బరత్నమ్మ పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వేసవి విజ్ఞాన శిబిరంలో భాగంగా కార్యదర్శి విద్యార్థులతో మాట్లాడి శిక్షణలో నేర్చుకున్న అంశాలను పరిశీలించారు. రవీంద్రనాధ్ ఠాగూర్, అల్లూరి గొప్పతనం గురించి విద్యార్థులకు వివరించారు. ఠాగూర్ దేశానికి జాతీయ గీతం అందించారని, ఈయన రాసిన గీతాంజలి కావ్యానికి సాహిత్యంలో నోబెల్ బహుమతి అందుకున్నారన్నారు. స్వాతంత్ర్య ఉద్యమ చరిత్రలో మహోజ్వల శక్తి అల్లూరి అని, చిన్న వయస్సులోనే గిరిజనుల్లో స్వాతంత్ర్య కాంక్ష రగిలించి బ్రిటీషు వారిపై పోరాడారన్నారు. కార్యక్రమంలో ఉపగ్రంథ పాలకురాలు కె.ఝాన్సీలక్ష్మి, సీనియర్ అసిస్టెంట్ యం.సీతారామయ్య, లైబ్రేరియన్స్ కె.చిన్నపరెడ్డి, యన్.నాగిరెడ్డి, టి.విజయ్ కుమార్, విద్యార్థులు పాల్గొన్నారు.

విరిగిన జెండా దగ్గర నిరసన తెలుపుతున్న ములకా శివ సాంబిరెడ్డి, సిపిఎం పార్టీ సానుభూతిపరులు

సిపిఎం జెండాను విరగొట్టిన వారిని శిక్షించండి

ప్రజాశక్తి-తెనాలిరూరల్

గుడివాడ అంబేద్కర్ కూడలిలో సిపిఎం జెండా పోలును విరగగొట్టిన దుండగులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆ పార్టీ రూరల్ కార్యదర్శి ములకా శివ సాంబిరెడ్డి డిమాండ్ చేశారు. ప్రముఖ స్వతంత్ర సమర యోధులు సిపిఎం అగ్ర నాయ కులు ఎకె గోపాలం స్మారకార్థం నిర్మించిన స్థూపం వద్ద బుధవారం గుర్తు తెలియని దుండ గులు జెండా పోలను విరగగొట్టి రోడ్డుపై పడవేశారని ఆయన తెలిపారు. స్థానిక పార్టీ సభ్యులు, సానుభూతిపరులతో కలిసి ఆయన ఆ స్తంభాన్ని బుధ వారం పరిశీలించారు. మేడే రోజు కూడా కొందరు అల్లరిమూకలు తప్పతాగి అల్లరి చేయటం, బుధ వారం జెండాను అవమానించడం హేయమైన చర్యని అన్నారు. సిసి కెమెరాలను అచేతనం చేసి దుశ్చర్యకు పాల్పడినట్లు స్థానికులు తెలియ జేసారు. అన్ని పార్టీల నాయకులు గ్రామపెద్దలు ఇలాంటి దుశ్చర్యలను ఖండించాలని ఆయన కోరారు. తాలూకా ఎస్సై ఆనంద్‌కు వినతిపత్రం సమర్పించి నట్లు సాంబిరెడ్డి చెప్పారు. జ్యోతుల కోటేశ్వర రావు, బండి సుధాకరరావు, బురదగుంట భాస్కరరావు, బండికళ్ళ పసి సాంబిరెడ్డి వెంట ఉన్నారు.

మరుగుదొడ్లుకు రూ.15 వేలు

ప్రజాశక్తి - మాచర్ల

పురపాలక సంఘ పరిధిలో స్వంత గృహాలు కలిగి వ్యక్తిగత మరుగు దొడ్లు లేనివారు, మరుగు దొడ్లు నిర్మించుకొనుటలకు స్వచ్ఛాంధ్ర కార్పోరేషన్ ద్వారా రూ. 15వేలు సబ్సిడీగా అందించటం జరుగుతుందని మున్సిపల్ కమిషనర్ డి. వేణుబాబు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. లబ్దిదారులు ఆయా వార్డుల సచివాలయాల నందు మౌళిక సదుపాయముల కార్యదర్శి(ఎమినిటీస్ సెక్రటరీ)ని సంప్రదించి, సంబంధిత ధరఖాస్తు, బ్యాంకు పాస్ బుక్ జిరాక్స్, ఆధార్ కార్డు, రేషన్ కార్డు తదితర పత్రాలను ఈ నెల 12వ తేదీలోపు అందివ్వాలని కోరారు.

దేవాదాయ భూములను అన్యాక్రాంతం కానివ్వొద్దు

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

- రోడ్లు, బ్రిడ్జి నిర్మాణాలపై దృష్టి పెట్టాలి : ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ
- ఎంపి, కలెక్టర్‌తో కలిసి అధికార్లతో నియోజకవర్గ స్థాయి సమీక్ష

దేవాలయ భూములు అన్యాక్రాంతం కానివ్వొద్దని అధికారులను ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ ఆదేశించారు. అన్ని శాఖల అధికారులతో సత్తెనపల్లిలోని కాకతీయ కళ్యాణ మండపంలో నియోజకవర్గ స్థాయి సమీక్షను బుధవారం నిర్వహించగా ఎమ్మెల్యేతోపాటు ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు, పల్నాడు జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు, జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనుంజయ్ గనోరె హాజరయ్యారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ రోడ్లు, బ్రిడ్జిల సమస్యలపై అధికారులు దృష్టి సారించాలన్నారు. సత్తెనపల్లి మండలం లక్కరాజు గార్లపాడు రోడ్‌లోని శిథిలావస్థకు చేరిన బ్రిడ్జి స్థానంలో కొత్త బ్రిడ్జి నిర్మాణం, సత్తెనపల్లి-అమరావతి మార్గంలో నందిగామ వద్ద బ్రిడ్జి నిర్మాణ పనులను చేపట్టాలన్నారు. మంజూరైన గృహాలను త్వరితగతిన పూర్తి చేయాలని, సాగు నీటి పారుదలకు చర్యలు చేపట్టాలని, గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు కృషి చేయాలని కోరారు. వేసవి నేపథ్యంలో నీటి ఇక్కట్లు రాకుండా కార్యాచరణను సిద్ధం చేసుకోవాలన్నారు. పేదలకు ఉపాధి కల్పించే ఉపాధి హామీ చట్టం లక్ష్యాన్ని నెరవేర్చాలని, పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలని చెప్పారు. ఎంపీ మాట్లాడుతూ పంచాయితీరాజ్ చేపట్టిన అభివృద్ధి పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెరిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రెవెన్యూ శాఖలో వచ్చే ఫిర్యాదుల పరిష్కారానికి పూర్తిస్థాయిలో చర్యలు తీసుకుంటామన్నారు. జెడ్‌పి అధికారులు త్వరితగతిన పనులు పూర్తి చేయాలని, కోర్టుకు సంబంధించిన స్థలాన్ని పరిశీలించి త్వరగా కేటాయించాలని సూచించారు. విరిగిన, పాడైన విద్యుత్ స్తంభాలను, లో లెవెల్ విద్యుత్ కనెక్షన్లపై సత్వరం చర్యలు తీసుకోవాలన్నారు. రైతులకు సంబంధించిన విత్తనాలు, యాంత్రీకరణ పనిముట్లు, సబ్సిడీ మీద వచ్చే పరికరాలను రైతులకు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ

రైతుల ధాన్యం నిల్వలను పరిశీలిస్తున్న అధికారులు

ధాన్యం కొనుగోలుకు తక్షణమే ఏర్పాట్లు

ప్రజాశక్తి-ముప్పాళ్ల

మండలంలోని ఇరుకుపాలెం గ్రామంలో రైతుల వద్ద ఉన్న ధాన్యం నిల్వలను జిల్లా పౌర సరఫరాల శాఖాధికారి నారదముని బుధవారం పరిశీలించారు. సత్తెనపల్లిలో జరిగిన నియోజకవర్గ స్థాయి సమీక్షలో ధాన్యం కొనాలని రైతులు కోరిన నేపథ్యంలో ఎమ్మెల్యే, కలెక్టర్ ఆదేశాల మేరకు ఇరుకుపాలెం గ్రామాన్ని నారదముని సందర్శించి రైతులతో మాట్లాడారు. కొనుగోలు కేంద్రాన్ని తక్షణమే ఏర్పాటు చేసి ధాన్యాన్ని కొంటామని చెప్పారు. కార్యక్రమంలో తహశీల్దార్ భవానీశంకర్, ఏవో అరుణ పాల్గొన్నారు.

రేషన్ కార్డు దరఖాస్తుల స్వీకరణ

ప్రజాశక్తి - దుర్గి

కొత్తరేషన్ కార్డుల కోసం దరఖాస్తులను సచివాలయంలో స్వీకరిస్తున్నట్లు తహశీల్దార్ ఫణీంద్ర కుమార్ బుధవారం తెలిపారు. కొత్త రేషన్ కార్డులు జారీతో పాటు రైస్ కార్డుల విభజన, చిరునామాలో మార్పు, మరణించిన వారి పేర్ల తొలగింపు, కొత్త సభ్యుల చేరిక, కార్డులు సరి చేయడం తదితర ఆరు రకాల సేవలు అందుబాటులోకి తెచ్చినట్లు చెప్పారు. కొత్త కార్డుల జారీ ప్రక్రియ నెలపాటు ఉంటుందన్నారు. ఇకపైనే పూర్తయిన వెంటనే ప్రతి లబ్ధిదారులకు కొత్త కార్డులను జారీ చేస్తామని అన్నారు. ఈ నెల 12 తర్వాత కొత్త కార్డుల ప్రక్రియ వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా దరఖాస్తులు స్వీకరిస్తామని అన్నారు. జూన్‌లో క్యూఆర్ కోడ్ ద్వారా రేషన్ స్మార్ట్ కార్డులు అందజేస్తామని తెలిపారు. ఈ ప్రక్రియ పూర్తయిన తర్వాత దేశంలో ఎక్కడైనా రేషన్ తీసుకుని వెసులుబాటు కలుగుతుందన్నారు.

70 అడుగులకు వినుకొండ మెయిన్ రోడ్డు విస్తరణ

ప్రజాశక్తి - వినుకొండ

పెరుగుతున్న ట్రాఫిక్ అవసరాల రీత్యా వినుకొండ పట్టణం ప్రధాన రహదారిని 35 నుంచి 70 అడుగులకు విస్తరిస్తామని, ప్రజలు, వ్యాపారులు సహకరించాలని ప్రభుత్వ చీఫ్‌విప్, ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు కోరారు. ఈ మేరకు డిసిసిబి చైర్మన్ మక్కెన మల్లికార్జునరావుతో కలిసి ఆయన బుధవారం క్షేత్రస్థాయి పరిశీలన చేశారు. ఎంపిడిఒ కార్యాలయం వైపు రోడ్డును 35 నుంచి 70 అడుగుల రోడ్డుగా విస్తరిస్తున్నామని, ప్రణాళికలు కూడా సిద్ధం చేశామని అనారు. మండల కార్యాలయం ఎదురుగా ఉన్న కాంప్లెక్స్‌లో పైరుములు ఎంతోకాలంగా నిరుపయోగంగా ఉన్నందున తొలగించాలనే నిర్ణయానికి వచ్చామన్నారు. చోరీలు, రౌడీయిజం వంటి సమస్యల అదుపు కోసం అవసరమైన చోట్లలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేశామన్నారు. అవసరమైన చోట్ల ఇంకా ఏర్పాటు చేయాలన్నారు. మక్కెన మల్లికార్జునరావు మాట్లాడుతూ అన్ని ప్రభుత్వ విభాగాల సమన్వయంతో పట్టణంలోని ట్రాఫిక్, శాంతిభద్రతలు సహా అవసరమైన చర్యలు తీసుకోవడం సంతోషకరమన్నారు.

ప్రజల ప్రశాంతత కోసమే పల్లె నిద్ర

ప్రజాశక్తి - దుర్గి

మండలంలో ప్రజలు రాత్రివేళ ప్రశాంతంగా నిద్ర పోవాలనే ఉద్దేశంతో పల్లెనిద్ర కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు దుర్గి ఎస్సై సుధీర్ కుమార్ తెలిపారు. ఆత్మకూరు ఎస్సీ కాలనీలో బుధవారం రాత్రి ఆయన బస చేసేందుకు వచ్చారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలతో మాట్లాడుతూ గ్రామంలో ఎటువంటి గొడవలూ జరగకుండా పోలీసులకు గ్రామ ప్రజలు, పెద్దలు సహకరించాలని కోరారు. ఏమైనా గొడవలు వస్తే వెంటనే తమ దృష్టికి తెస్తే పరిష్కరిస్తామన్నారు. ప్రతి చిన్న విషయానికి గొడవలు పెట్టుకోవడం గ్రామానికి మంచిది కాదని సూచించారు. గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని కోరారు.

రాయవరంలో ఇండస్ట్రియల్ పార్కుకు నేడు శంకుస్థాపన

అధికారులతో సమావేశమైన ఎమ్మెల్యే బ్రహ్మానందరెడ్డి

ప్రజాశక్తి - వెల్దుర్తి

మాచర్ల మండలం రాయవరం గ్రామంలో ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక మౌలిక సదుపాయాల కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్న ఇండస్ట్రియల్ పార్క్‌కు గురువారం శంకుస్థాపన చేయనున్నారు. ఈ నేపథ్యంలో అధికారులతో ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి వెల్దుర్తిలోని తన క్యాంపు కార్యాలయంలో బుధవారం సమావేశమయ్యారు. మాచర్ల నియోజకవర్గం పారిశ్రామికంగా పురోగతి సాధించేందుకు కూటమి ప్రభుత్వం అన్ని విధాలుగా సహకరిస్తుందని అన్నారు. రాయవరం జంక్షన్ నందు ప్రభుత్వ రంగ సంస్థ ఎపిఐఐసి ఆధ్వర్యంలో దాదాపు 7 ఎకరాల్లో అన్ని మౌలిక వసతులతో ఇండస్ట్రియల్ పార్క్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. చిన్న తరహా (ఎంఎస్ఎంఇ) పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించేందుకు ఇండస్ట్రియల్ పార్కులో అతి తక్కువ ధరకు స్థలాలు కేటాయిస్తామని, ఈ అవకాశాన్ని ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సమావేశంలో ఎపిఐఐసి జోనల్ మేనేజర్ డాక్టర్ ఎం.ఎల్ నరసింహారావు, డిప్యూటీ జోనల్ మేనేజర్ మధు, డిప్యూటీ జోనల్ మేనేజర్ కృష్ణమోహన్ పాల్గొన్నారు.

క్రోసూరు ఎస్ఐగా పి.రవిబాబు

ప్రజాశక్తి - క్రోసూరు : క్రోసూరు పోలీస్‌స్టేషన్ నూతన ఎస్ఐగా పి.రవిబాబు బుధవారం బాధ్యతలు చేపట్టారు. ఈయన మాచర్ల రూరల్‌లో పనిచేస్తూ బదిలీపై ఇక్కడికి వచ్చారు. మండలంలో అన్ని గ్రామాలు సందర్శిస్తానని, ప్రజలకు అందుబాటులో ఉంటానని చెప్పారు. ఎవరైనా తనను నేరుగా కలిసి సమస్య చెప్పొచ్చన్నారు. జూదం లేకుండా చూస్తామని, ట్రాఫిక్ నియంత్రణకు కృషి చేస్తామని చెప్పారు. సెలవులకు ఊరెళ్లేవారు పోలీస్‌స్టేషన్‌లో సమాచారం ఇవ్వాలన్నారు.

పరుగులు పెట్టించిన వాన

ప్రజాశక్తి-చిలకలూరిపేట

మిర్చిపై పట్టాలు కప్పుతున్న రైతులు

ఒకవక్క ఎండ, మరోవైపు ఈదురుగాలులతో కూడిన వానతో మండలంలోని రైతులను ఆందోళనకు గురిచేసింది. బుధవారం మధ్యాహ్నం 2.30 గంటల నుండి గంటన్నరపాటు ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వాన రావడంతో పొలాల్లోని మిర్చి, పొగాకు పంటలను కాపాడుకోవడానికి రైతులు ఉరుకులుపరుగులు తీశారు. పంటపై పట్టాలు కప్పి నానా ప్రయాసతో పంటను రక్షించుకున్నారు. మరోవైపు వాన నేపథ్యంలో మధ్యాహ్నం నుండి భవన నిర్మాణ కార్మికులు పని కోల్పోయారు.

కంచాలు మోగిస్తూ.. ఆకలి బాధలు చెబుతూ..

- మున్సిపల్ పారిశుధ్య కార్మికుల నిరసన ప్రదర్శన - గాంధీ విగ్రహం చుట్టూ ప్రదక్షిణ
- 49వ రోజుకు ఆందోళన

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

కరోనా సమయంలో విశేష సేవలు అందించారంటూ నాడు సిఎం, ఇతర మంత్రులు, ఎమ్మెల్యేలు, అధికారులు పొగడ్తలతో చప్పట్లు కొట్టారని, ఇప్పుడు అదే చేతులతో తమ పొట్ట కొడుతున్నారని మున్సిపల్ పారిశుధ్య కార్మికులు ఆవేదన చెందుతున్నారు. తమ సమస్యలను పరిష్కరించాలని ఎపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో వారు చేపట్టిన నిరసన బుధవారం 49వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా కంచాలు మోగిస్తూ అమ్మా జీతం, అయ్యా ఉద్యోగం అంటూ మున్సిపల్ కార్యాలయం వద్ద నుండి అంబేద్కర్ విగ్రహం వరకు వినూత్నంగా ర్యాలీ చేశారు. అనంతరం జాతిపిత విగ్రహం చుట్టూ కంచాలు మోగిస్తూ నిరసన తెలిపారు. ఈ సందర్భంగా యూనియన్ జిల్లా గౌరవాధ్యక్షులు షేక్ సిలార్ మసూద్, కార్యదర్శి ఎ.సాల్మన్ మాట్లాడుతూ ఆరేళ్ల నుండి విధులు నిర్వహిస్తున్న కార్మికులకు నెల మొత్తం పని చేసినా సగం రోజులకే వేతనాలు ఇస్తున్నారని, మిగిలిన వేతనం ఎవరు కాజేస్తున్నారో తెలియడం లేదని అన్నారు. ఈ మాట అడిగినందుకే పనులకు రావొద్దంటూ నిలిపేశారని వాపోయారు. ఆప్కాస్‌లో ఉన్న మిగిలిన కార్మికులతో పాటు రూ.21 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఆప్కాస్ ఉన్న కార్మికులను బదిలీ కార్మికులు అనడం దుర్మార్గమన్నారు. వైసిపి హయాంలో తాము చేపట్టిన నిరసనలకు మద్దతు తెలిపిన ప్రస్తుత ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు తమ గోడు వినిపించుకోవడం లేదని, ప్రతిపక్షంలో ఉంటే ఒకలా అధికారంలో ఉంటే మరోలా ప్రజా ప్రతినిధులు వ్యవహరిస్తున్న తీరు సరికాదని అన్నారు. కార్మికులందర్నీ విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రైవేటు వ్యక్తులకు రోజుకు రూ.700 ఇచ్చి పనులు చేయిస్తున్నారని, అవే వేతనాలు తమకు ఇవ్వమని అడిగితే వివక్ష, నిర్లక్ష్య ధోరణి ఎందుకని ప్రశ్నించారు. కార్మికులకు పనిభద్రత కల్పించాలని, శ్రమ దోపిడిని ఆపాలని డిమాండ్ చేశారు. అధికారులు, ప్రజాప్రతినిధులు దిగివచ్చి సమస్యలు పరిష్కరించేంత వరకూ ఆందోళన కొనసాగుతుందని స్పష్టం చేశారు.

సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి

ప్రజాశక్తి - తాడేపల్లి రూరల్

దేశవ్యాప్తంగా అన్ని కార్మిక సంఘాల ఆధ్వర్యంలో మే 20వ తేదీన జరుగు సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని, సిఐటియు తాడేపల్లి మండల నాయకులు పల్లె కఅష్ణ అన్నారు. బుధవారం ఎంటిఎంసీ పరిధిలోని ప్రాతూరు రోడ్డు ఆటో డ్రైవర్స్ యూనియన్ నాయకులు కలిసి, ఆటో డ్రైవర్స్, ఓనర్స్ సార్వత్రిక సమ్మెలో భాగస్వామ్యం కావాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా కఅష్ణ మాట్లాడుతూ గత రాష్ట్ర ప్రభుత్వం 2019 లో మోటార్ వాహనాల చట్టం సవరణ చేస్తూ అన్ని రకాల ఫీజులు, పెనాల్టీలు పెంచే విధంగా జీవో నెంబర్ 21 చట్టం చేసిందన్నారు. చిన్న చిన్న పొరపాట్లకు కూడా భారీ మొత్తంలో పెనాల్టీలు డ్రైవర్లు వద్ద నుండి వసూలు చేసే విధంగా చట్టాలు తీసుకురావడం దుర్మార్గమన్నారు. జీవో నెంబర్ 21 రద్దు చేయాలని కోరుతూ మే 20వ తేదీన జరుగు సార్వత్రిక సమ్మెలో రవాణా రంగా కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొనాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పాతూరు రోడ్డు ఆటో డ్రైవర్స్ యూనియన్ అధ్యక్షులు నల్లపు గోపి, యూనియన్ కార్యదర్శి చొక్కా బాలకృష్ణ, శివయ్య, సాయి తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - పెదకాకాని

ఈనెల 20వ తేదీన జరిగే సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని మండలంలోని తక్కెళ్ళపాడు, ఉప్పలపాడు, వెనిగండ్ల, అగతవరపాడు గ్రామపంచాయతీలలో ఏపీ గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ కార్యదర్శులకు సమ్మె నోటీసులు ఇచ్చారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి నన్నపనేని శివాజీ మాట్లాడుతూ కార్మిక వర్గాన్ని కట్టు బానిసలుగా మార్చే లేబర్ కోడ్స్ రద్దు చేయాలని కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలని కోరారు. కార్మికులకు పంచాయతీ కార్మికులకు మనదేశంలో స్వాతంత్రం రాక పూర్వమే బ్రిటీష్ కాలము నుండి ప్రాణ త్యాగాలు చేసి పోరాడి సాధించుకున్న ట్రేడ్ యూనియన్ చట్టం 1926 వర్క్ మెన్ కాంపెన్ నేషన యాక్ట్ 1923 వేతనాల చెల్లింపు చట్టం 1935 తోసహా కనీస వేతనాలు చట్టం 1948 బోనస్ గ్రాడ్యుటి పిఎఫ్ ఈఎస్ఐ వంటి 29 చట్టాలను కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం లేబర్ కోడ్స్ గా మార్చి వేసిందన్నారు. జీవో నెంబర్ 132. 142. 680. జీవోలు నేటికీ అమలు కావడం లేదని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు జి.రాజారమేష్ ఉప్పలపాడు గ్రామపంచాయతీ నాయకులు పి.దానేలు, ఎం.రమణ, ఎ.నాగమ్మ తక్కెళ్ళపాడు కెశేషగిరి షేక్ సుభాష్ చంద్రబోస్, అగతర్పడు టి.అంజిరెడ్డి, కె.బాబు, జె.రత్నకుమారి డి.మరిమ్మ, జె.కామేశ్వరరావు, వెనిగండ్ల ఎస్.లక్ష్మి, బి.దుర్గా, ఎస్.నారాయణమ్మ, డి. జ్యోతి అమృతరావ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రాతూరు రోడ్డు ఆటో డ్రైవర్స్‌తో మాట్లాడుతున్న సిఐటియు తాడేపల్లి మండల నాయకులు పల్లె కృష్ణ, తక్కెళ్ళపాడు పంచాయితీ అధికారికి సమ్మె నోటీసు ఇస్తున్న యూనియన్ సభ్యులు

అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ అసిస్టెంట్ సెక్రెటరీకి నోటీసు ఇస్తున్న సిఐటియు నాయకులు కె.బి.ప్రసాద్

పలువురు అధికారులకు సమ్మెనోటీసు అందజేత

ప్రజాశక్తి-తెనాలిరూరల్

దేశవ్యాప్తంగా మే 20న తేదీన నిర్వహించనున్న సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియు నాయకులు కొల్లిపర బాబు ప్రసాద్ అన్నారు. బుధవారం హమాలి యూనియన్ గౌరవ అధ్యక్షులు షేక్ హుస్సేన్ వలి, సిఐటియు నాయకులు కొల్లిపర బాబు ప్రసాద్ ఇతర హమాలి యూనియన్ నాయకులతో కలిసి బుధవారం తెనాలి అగ్రికల్చరల్ మార్కెట్ యార్డ్ కమిటి, సివిల్ సప్లయిస్ వేర్‌హౌస్ గోడౌన్, ఎపి బ్రేవరేజస్ కార్పొరేషన్ అధికారులకు సమ్మె నోటీసులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతమున్న నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని, రద్దు చేసిన 29 కార్మిక చట్టాలను పునరుద్ధరించాలని ఆయన డిమాండ్ చేశారు. సమ్మెలో ఆటో డ్రైవర్స్, ఓనర్స్, కార్మిక, కర్షక శ్రామికులు పాల్గొని సమ్మెలో భాగస్వామ్యం కావాలని ఆయన కోరారు. కార్యక్రమంలో హమాలీ వర్కర్స్ యూనియన్ నాయకులు ఏ వెంకటరావు, సంగమేశ్వర రావు, చిన్న గోపాలరావు తదితరులు పాల్గొన్నారు.

క్యాండిల్ ర్యాలీ నిర్వహిస్తున్న ఉద్యోగులు

హెల్త్ సెక్రటరీ మృతికి నివాళులు

పజాశక్తి - గుంటూరు

రేపల్లె 1వ వార్డు సచివాలయం హెల్త్ సెక్రటరీ సింగోటి కోటేశ్వరమ్మ మృతికి నివాళి అర్పిస్తూ ఏపీఎన్‌జిఒ అసోసియేషన్ ఆధ్వర్యంలో గుంటూరులో క్యాండిల్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు ఘంటసాల శ్రీనివాసరావు మాట్లాడుతూ ఉద్యోగులు మానసిక స్థైర్యంతో ఉండాలన్నారు. అసోసియేషన్ కార్యదర్శి ఆరాద్యుల శ్యామ్‌సుందర్ శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షులు సూరేపల్లి రాజశేఖర్, జిల్లా సంయుక్త కార్యదర్శులు కె.శ్రీనివాసరావు, బి.కృష్ణకిషోర్, కె.విజయబాబు, యం.విజయలక్ష్మి, మహిళా జాయింట్ సెక్రటరీ కె.శివ జ్యోతి నగర అధ్యక్షులు ఎస్వీఎస్ సూరి సహాధ్యక్షులు బి.సాంబశివరావు, నగర కోశాధికారి జి. వి.కోటేశ్వరావు, ఉద్యోగులు పాల్గొన్నారు.

పొన్నూరులో కురుస్తున్న భారీ వర్షం, వర్షానికి విరిగిపోయిన చెట్లు

భారీ వర్షం - విరిగిపడిన చెట్లు

ప్రజాశక్తి - చేబ్రోలు

గత రెండు రోజులుగా మారిన వాతావరణ పరిస్థితులు నేపథ్యంలో బుధవారం మధ్యాహ్నం పొన్నూరు పట్టణంలో ఉరుములు మెరుపులతో కూడిన భారీ వర్షం కురిసింది. ఈ వర్షానికి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చెట్ల కొమ్మలు విరిగిపడ్డాయి . 14వ వార్డులో చెట్ల కొమ్మలు విరిగి విద్యుత్ తీగలపై పడ్డాయి. ఎండ తీవ్రత నుండి కొంతమేర ఉపశమనం మారిన వాతావరణంతో కలిగినప్పటికీ ఉరుములు మెరుపులతో భారీగా కురిసిన వర్షంతో వంతు ప్రజలు భయాందోళనకు గురయ్యారు. పట్టణంలోని ప్రధాన రహదారులు జలమయమయ్యాయి. ఎడతెరిపి లేకుండా అరగంట పాటు వర్షం కురిసి అనంతరం ఆగింది.

తప్పిన పెను ప్రమాదం

పొన్నూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో దివ్యాంగులు మరియు వయోవఅద్ధుల సహాయ ఉపకరణాల ఎంపిక కోసం బుధవారం శిబిరమును ఏర్పాటు చేయటం జరిగింది. పురపాలక సంఘం అలింకో సంయుక్తంగా ఏర్పాటు చేసిన ఈ శిబిరంలో భోజనాలు జరుగుతుండగా , ఒక్కసారిగా ఉరుములు మెరుపులతో కూడిన భారీ వర్షం కురిసింది. వర్షం ధాటికి ప్రక్కనే ఉన్న చెట్టు కొమ్మ విరిగి టెంటు పై పడింది. ఎవరికి ఎలాంటి ప్రమాదం జరగకపోవడంతో సిబ్బంది ఊపిరి పీల్చుకున్నారు.

విపత్తుల నియంత్రణలో శిక్షణ పొందుతున్న విద్యార్థులు

అగ్నిప్రమాదాలపై ఎన్‌సిసి విద్యార్థులకు శిక్షణ

ప్రజాశక్తి - పెదకాకాని

మండల పరిధిలోని నంబూరు గ్రామంలోని వాసిరెడ్డి వెంకటాద్రి ఇంటర్నేషనల్ టెక్నాలాజికల్ విశ్వవిద్యాలయంలో నిర్వహిస్తున్న 10ఏ బాలికల బెటాలియన్ వార్షిక శిక్షణ శిబిరం బుధవారం జరిగింది. అగ్నిమాపక అధికారి వై. వెంకటరెడ్డి ఆధ్వర్యంలో ఎన్.సి.సి క్యాడెట్లకు అగ్నిప్రమాదాలు సంభవించిన సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తలు. ప్రాణాలు కాపాడుకునే పద్ధతులపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎన్.సి.సి క్యాడెట్లకు అగ్నిమాపక పరికరాలు ఏవిధంగా వినియోగిస్తారో ప్రత్యక్షంగా ప్రదర్శించి వివరించారు. గఅహాలలో గ్యాస్ సిలిండర్ లీకై మంటలు వ్యాప్తిస్తే ఏవిధంగా అదుపుచేయాలో చేసి చూపారు. అగ్నిప్రమాదాల సమయంలో అందుబాటులో ఉన్న పరికరాలను ఏవిధంగా వినియోగించి మంటలు అదుపు చేయవచ్చే విద్యార్థులకు శిక్షణ ఇచ్చారు.ఈ కార్యక్రమములో అడ్మినిస్ట్రేటివ్ అధికారి మేజర్ అవినాష్ సట్వాల్, వివిఐటియూ ఎస్.సి.సి ఆఫీసర్ ఎల్ డాక్టర్ ఎ. శ్రీవాణి మరియు సిబ్బంది పాల్గొన్నారు.

అల్లూరికి నివాళులర్పించిన లక్ష్మణరావు, లక్ష్మణరెడ్డి తదితరులు

పాలకుల దోపిడీ విధానాలపై పోరాడాలి

ప్రజాశక్తి-గుంటూరు

నేడు పాలకులు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలు, దోపిడీపై పోరాటం చేయటమే అల్లూరి సీతారామరాజుకు అర్పించే ఘనమైన నివాళిని అని మాజీ ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు అన్నారు. మన్యం వీరుడు అల్లూరి వర్ధంతి సందర్భంగా స్థానిక నాజ్ సెంటర్‌లోని అల్లూరి విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా లక్ష్మణరావు మాట్లాడుతూ బ్రిటిష్ దోపిడికి వ్యతిరేకంగా గిరిజనులను ఐక్యంచేసి స్వాతంత్ర పోరాటంలో కీలకపాత్ర పోషించారని తెలిపారు. సహజ వనరులను, అటవీ సంపదను నేటి పాలకవర్గాల ప్రతినిధులు, కార్పొరేట్ సంస్థలు దోచుకుంటున్నారన్నారు. రూ.18 లక్షల కోట్లు కార్పొరేట్ సంస్థల బ్యాంకు రుణాలను రద్దు చేశారన్నారు. మరోవైపు గిరిజనులు అత్యంత దయనీయంగా బ్రతుకుతున్నారన్నారు. అవగాహన కార్యదర్శి కొండా శివరామిరెడ్డి మాట్లాడుతూ 20 సంవత్సరాల చిన్న వయసులోనే విశాఖ, తూర్పుగోదావరి జిల్లాల గిరిజనులను ఐక్యంచేసి పోరాట పటిమను నేర్పి బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా ఉద్యమించాడని, 26 ఏళ్ల వయస్సులో ప్రాణాల ర్పించిన యువకెరటం అల్లూరి అని అన్నారు. కార్యక్రమంలో యోగాగురువు అచ్యుత ఇందుశేఖర్, అవగాహన సభ్యులు ఎల్. మురళీకఅష్ణ, ఎస్ కృష్ణారావు, ఇ. చంద్రయ్య, ఆర్. వెంకటరత్నం తదితరులు నివాళులర్పించారు.

సమ్మెనోటీసు అందజేత

ప్రజాశక్తి - తాడేపల్లి : కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఎన్డీఏ కూటమి ఆలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా ఈనెల 20వ తేదీ సార్వత్రిక సమ్మె ను జయప్రదం చేయాలని తాడేపల్లి ఆశా వర్కర్స్ యూనియన్ (సిఐటియు) నాయకులు తెలిపారు. బుధవారం తాడేపల్లి పట్టణంలోని సీతానగరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మరియు ప్రకాష్ నగర్ డ్రైవర్ కాలనీలో గల ఆరోగ్య కేంద్రం, కుంచనపల్లిలోని ఆరోగ్య కేంద్రంలో డాక్టర్లకు ఆశా కార్యకర్తలు సమ్మె నోటీసులు అందజేశారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని డిమాండ్ తో పాటు తమ క్షేత్రస్థాయిలో ఎదుర్కొంటున్న అనేక సమస్యలను ప్రభుత్వం పరిష్కారం చూపాలని కోరారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీ, రేణుక, శ్యామల పాల్గొన్నారు.

విజ్ఞానాన్ని దిగజార్చవద్దు

ప్రజాశక్తి - గుంటూరు : సామాజిక మాధ్యమాల్లో సైన్స్ విషయాల కంటే సెన్సేషనల్ అంశాలే ఎక్కువగా వైరల్ అవుతున్నాయని, సైన్స్ ఫర్ సొసైటీ అనే ఆలోచన సమాజానికి కల్పించడానికి స్వచ్ఛంద సంస్థలు, అభ్యుదయ కాముకులు, మేధావులు ప్రయత్నించాలని అవగాహన సంస్థ నిర్వహించిన సమావేశంలో పాల్గొన్న వక్తలు విజ్ఞప్తి చేశారు. అరండల్ పేటలోని అవగాహన సంస్థ కార్యాలయంలో 'అశాస్త్రీయ ప్రక్రియలతో విజ్ఞానాన్ని దిగజార్చే చర్యల్ని ఖండిద్దాం' ! అంటూ ఒక కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో మేధావుల ఫోరం కన్వీనర్ పీ.ఎస్ మూర్తి మాట్లాడుతూ ప్రస్తుతం దేశంలో అనేక అశాస్త్రీయ సంఘటనలు జరుగుతున్నాయని వీటిని ఖండించాలన్నారు. కార్యాక్రమంలో అవగాహన సంస్థ కార్యదర్శి కొండా శివరామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మజ్జిగ పంపిణీ చేస్తున్న ఏఎస్ఐ ఇన్నయ్య రాజు

హోంగార్డు సుభాని చల్లివేంద్రంలో మజ్జిగ పంపిణీ

ప్రజాశక్తి-ముప్పాళ్ల

ప్రతియేటా చలివేంద్రం ఏర్పాటు చేసి 23 సంవత్సరాలుగా ప్రజల దాహార్తి తీరుస్తున్న హోంగార్డు సుభాని సేవలు మరువలేనివని ముప్పాళ్ల పోలీసుస్టేషన్ ఏఎస్ఐ జి.ఇన్నయ్య రాజు కొనియాడారు. బోల్లవరం అడ్డరోడ్డు వద్ద సుభాని ఏర్పాటు చేసిన చలివేంద్రంలో ఏఎస్ఐ ఇన్నయ్య రాజు పుట్టినరోజు సందర్భంగా ఆయన సహకారంతో మజ్జిగ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఇన్నయ్య రాజు మాట్లాడుతూ బాట సారులకు, వాహనదారులకు చల్లివేంద్రం ఎంతగానో ఉప యోగ పడుతుందని అన్నారు. కార్యక్రమంలో ఏఎస్ఐ నరసిం హారావు, బోల్లవరం గ్రామ పెద్దలు బి.వెంకటరెడ్డి, దమ్మాల పాడు సర్పంచ్ ఏడుకొండలు, మల్లికార్జున రావు పాల్గొన్నారు.

కార్డన్ సెర్చ్ నిర్వహిస్తున్న పోలీసులు

తొండపిలో పోలీసుల కార్డన్ సెర్చ్

ప్రజాశక్తి-ముప్పాళ్ల

మండలంలోని తొండపి గ్రామంలో బుధవారం సత్తైనపల్లి డిఎస్పీ హనుమంతరావు ఆధ్వర్యంలో పోలీసులు కార్డన్ సెర్చ్ నిర్వహించారు.ఈ సందర్భంగా సత్తైనపల్లి రూరల్ సర్కిల్ సిఐ కిరణ్,సత్తైనపల్లి రూరల్ పోలీసు స్టేషన్ సిఐ సుబ్బారావు, సత్తైనపల్లి సబ్ డివిజన్ పరిధిలోని సిఐలు, ఎస్ఐలు, 60మంది పోలీసు సిబ్బందితో గ్రామంలోని ఇళ్లు, దుకాణాలలో సోదాలు చేశారు. సోదాలలో మారణాయుధాలను గుర్తించి స్వాధీనం చేసుకున్నారు.35 ద్విచక్రవాహనాలను సీజ్ చేసి విచారణ చేస్తున్నామని పోలీసులు తెలిపారు. కార్యక్రమంలో ఎస్ఐ సోమే శ్వరరావు, ముప్పాళ్ల పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా వాసవి అమ్మవారి జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి - మాచర్ల

పట్టణంలోని శ్రీవాసవీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయం నందు బుధవారం అమ్మవారి జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ముందుగా స్థానిక కోదండ రామాలయం నుండి 102 మంది బాలికలు పూజా సామాగ్రితో వాసవి అమ్మవారి ఆలయం వరకు ప్రదర్శనగా వచ్చి, ఆలయంలో కుం కుమ పూజలు నిర్వహించి, అమ్మవారిని ఆవుపాలతో క్షీరా భిషేకం నిర్వహించారు. అమ్మవారికి ఓబులశెట్టి శ్రీనివాస రావు, ప్రియంవద, మంత్రయ్య, అనంతలక్ష్మీ, సురేష్ మెడికల్స్ వారు పట్టు వస్త్రాలు సమర్పించారు. బత్తినపాటి శ్రీనివాసశర్మ, దత్తు శర్మ ఆధ్వర్యంలో విశేష పూజలు జరిగాయి. దేవాలయ కమిటి అధ్యక్షులు భవనాశి వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి సన్నిధి హనుమంతరావు, కోశాధికారి మాశెట్టి వెంకట సైదా రావు, తుమ్మేపల్లి అంకేశ్వరరావు, మారం సత్యనారాయణ, కొత్త మాసు చెన్నకేశవరావు, పరిటాల ధనలక్ష్మీ భక్తులకు తీర్థప్రసా దాలు అందించారు.

మన్యం వీరుడు అల్లూరి, విశ్వకవి ఠాగూర్‌కు నివాళి

అల్లూరికి, ఠాగూర్‌కు నివాళి అర్పిస్తున్న గిరిజన నాయకులు

ప్రజాశక్తి-చిలకలూరిపేట

తొలి దళిత ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య అని, దేశమాత రుణం తీర్చుకోవడం కోసం ప్రాణాల ర్పిం చిన మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు అని, కోట్లా ది మంది భారతీయుల గుండె గొంతుకను జనగణమన ద్వారా ఒక్కటి చేసిన విశ్వకవి రవీంద్రుడని స్మరించుకోవ డం హర్షణీయమని రైజ్ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు చుక్కా విన్సెంట్ పాల్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ కార్యాల యంలో నియోజకవర్గ కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు కాటూరి కోటేశ్వరరావు అధ్యక్షతన కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ప్రముఖ సంఘ సేవకుడు విన్సెంట్ పాల్ మాట్లాడుతూ మహనీయులను జ్ఞాపకం చేసుకోవడం వారి చరిత్రలను ఆధారంగా చేసు కుని భవిష్యత్తుకు బాటలు వేసుకోవడం శుభ పరిణామ మని అన్నారు. మరో ముఖ్య అతిథిగా పాల్గొన్న నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త ఎం. రాధాకృష్ణ మాట్లా డుతూ దేశ మాత రుణం తీర్చుకోవడం కోసం ప్రాణా లర్పించిన స్వాతం త్ర సమరయోధుడు విప్లవ జ్యోతి అల్లూరి అని, భార తదేశ తొలి దళిత ముఖ్యమంత్రి దామో దరం సంజీవయ్య ఆంధ్ర రాష్ట్రంలోనే కాక భారత దేశంలోనే సంస్కరణల పితామహుడుగా చరిత్ర పుటల కెక్కారని అన్నారు. భూసంస్కరణలు ప్రవేశపెట్టి భూమి లేని వ్యవసాయ కూలీలకు మిగులు భూములు పంపిణీ చేయడం ద్వారా కూలీలను రైతులుగా మార్చిన ఘనుడు అని రైతులకు వ్యవసాయ రుణాలు ఇచ్చేందుకు సహకార శాఖ ఏర్పాటు చేసి అన్నదాతల గుండెల్లో గూడు కట్టు కున్నారన్నారు. జనగణమన గీతంతో బ్రిటిష్ పాలకుల తో సర్ అని పిలిపించుకున్న విశ్వకవి రవీంద్రనాథ్ ఠాగూర్ అన్నారు. సభకు అధ్యక్షత వహించిన కాటూరి కోటేశ్వరరావు మాట్లాడుతూ దామోదరం సంజీవయ్య రాష్ట్ర ప్రజల హదయాలలో చిరంజీవిగా నిలిచి ఉన్నారని అన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ మైనారిటీ సెల్ ప్రధాన కార్యదర్శి షేక్ నస్రుద్దీన్ జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఇంటూరి భవాని వెంకటేష్ చిలకలూరి పేట నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కారు చోల స్వప్న కుమార్ పాల్గొన్నారు.

గిరిజనుల్లో ఉన్న మూఢ విశ్వాసాలను తొలగింప చేసి ఉద్యమం వైపు నడిపించిన ధీరుడు అల్లూరి సీతారా మ రాజు అని నాయకులు కొనియాడారు. మైనార్టీ సెంటర్‌లో ఉన్న ఏపీ గిరిజన సంఘాల ఐక్యవేదిక కార్యా లయంలో అల్లూరి సీతా రామరాజు వర్ధంతి, రవీంద్రనాద్ ఠాకూర్ జయంతి సంద ర్భంగా వీరి చిత్రపటాలకు పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రజల హక్కుల కోసం 27 ఏళ్ల చిన్న వయసులోనే ప్రాణ త్యాగం చేసిన విప్లవ జ్యోతి అల్లూరి అన్నారు. రవీంద్రనాథ్ ఠాకూర్ రాసిన కావ్యాలలో గీతాంజలికి విశ్వకవి అనే బిరుదు వచ్చిందన్నారు. స్వాతంత్ర్య ఉద్యమ సమయంలో జనగణమన గేయాన్ని రచించారన్నారు. కార్యక్రమంలో ఏపీ గిరిజన సంఘాల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు బి.శ్రీను నాయక్, సలి కినిడి నాగ రాజు,బి.సి నాయకులు పుట్టా వెంకట బుల్లోడు, కంచర్ల శ్రీనివాసరావు, చంద వరం హరిప్రసాద్, చరణ్ తేజ. శ్యాముల్ పాల్ పాల్గొన్నారు.

ట్రక్కు డ్రైవింగ్ శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

పల్నాడు జిల్లా కేంద్రం నరసరావుపేట పట్టణంలో నూతనంగా ట్రక్కు డ్రైవింగ్ శిక్షణ కేంద్రానికి అనుమ తులు లభించిన సందర్భంగా రోడ్ సేఫ్టీ ఎడ్యుకేషన్ ట్రైనింగ్ అండ్ రీసెర్చ్ సెంటర్ పేరుతో కోటప్పకొండ రోడ్డులోని ఆర్‌టిఓ కార్యాలయం పక్కనే ఏర్పాటు చేసిన హెవీ డ్రైవింగ్ శిక్షణా కేంద్రాన్ని ఎమ్మెల్యే డాక్టర్ చదల వాడ అరవిందబాబు, జిల్లా రవాణా శాఖ అధికారి సంజీవ్ కుమార్ ప్రారంభించగా మోటార్ వెహికల్ ఇన్ స్పెక్టర్ శివ నాగేశ్వరరావు జెండా ఊపి శిక్షణను ప్రారం భించారు. ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ మాట్లా డుతూ వెనుకబడిన పల్నాడు జిల్లాలో స్వయం ఉపాధి కోసమే ట్రక్కు డ్రైవింగ్ శిక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేశామన్నారు. ట్రక్కు డ్రైవింగ్ శిక్షణ ద్వారా యువతకు ఉపాధి లభిస్తుం దని సరైన శిక్షణ ద్వారా ప్రమాదాల నివారణకు అవకా శం ఉంటుందన్నారు. రవాణాశాఖ జిల్లా అధికారి సంజీవ్ కుమార్ మాట్లాడుతూ ఒక మహిళ స్వచ్ఛందంగా అనేక రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ నేడు హెవీ డ్రైవింగ్ శిక్షణ కేంద్రం ఏర్పాటు చేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సంస్థ మేనేజింగ్ పార్ట్నర్ కనకదుర్గ పద్మజ, నాయకులు కడియాల తాండవ కృష్ణ, వాసిరెడ్డి రవి, గాడిపర్తి సురేష్, రామకృష్ణ, మురళి కడియాల పాల్గొన్నారు.

శిక్షణా కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే, జిల్లా రవాణ అధికారి

కుట్టుమిషన్ల శిక్షణ ద్వారా మహిళల ఆర్థిక ప్రగతికి బాటలు

ఉచిత కుట్టు శిక్షణ కేంద్రం ప్రారంభంలో ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు

ప్రజాశక్తి - వినుకొండ

కూటమి ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా ప్రతిష్టా త్మకంగా చేపట్టిన కుట్టుమిషన్ల శిక్షణ ద్వారా మహిళా ఆర్థికప్రగతికి బాటలు పడతాయని ప్రభుత్వ చీఫ్ విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు అన్నారు. రూ.255 కోట్ల వ్యయం తో చేపట్టిన ఈ కార్యక్రమం ద్వారా లక్షల మందికి మేలు జరగబోతుందన్నారు. బీసీ కార్పొ రేషన్ ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా 46వేలమందికి, ఆర్థికంగా వెనకబడిన ఇతర కులాల వారిలో 56వేల 700మందికి ప్రభుత్వం కుట్టుమిషన్ల శిక్షణ ప్రారంభిస్తోందని తెలిపారు. ఇందుకోసం రూ. 255 కోట్లు నిధులు కేటాయించిం దన్నారు. విను కొండలోని గుర్రం జాషువా కళా ప్రాంగణంలో ఉచిత కుట్టు శిక్షణ కేంద్రాన్ని బుధవారం ఎమ్మెల్యే లాంఛ నంగా ప్రారంభించారు. ఆంధ్రప్రదేశ్ వెనుకబడిన తరగతుల సహకార ఆర్థిక సంస్థ లిమిటెడ్, బీసీ ఫైనాన్స్ కార్పొ రేషన్, ఈడబ్ల్యూఎస్ వారి సహకారంతో ఉచిత కుట్టు శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సంద ర్భంగా మాట్లాడిన ఆయన మహిళలు ఇంటివద్దనే ఉపాధి, ఆదాయం పొందేలా ఇలాంటి శిక్షణ కార్య క్రమాలు ఎంతగానో దోహదపడతాయన్నారు. విను కొండలో బీసీ కార్పొరేషన్ ద్వారా 285మందికి మొదటి విడతలో శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. 45 నుంచి 90 రోజుల పాటు ఈ శిక్షణ ఉంటుందన్నారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, ఇలా అన్ని కార్పొరేషన్ల ద్వారా ఈ శిక్షణ కార్య క్రమాలు, శిక్షణ పూర్తి చేసుకున్న వారికి రుణాలు లభి స్తాయన్నారు. కార్యక్రమంలో జీడీసీసీబీ ఛైర్మన్, మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు, మున్సిపల్ ఛైర్మన్ దస్తగిరి, కమిషనర్ సుభాష్ చంద్రబోస్, అధికారులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

ఉచిత కుట్టు శిక్షణా కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే జీవీ

డాక్టర్ వేమూరి ప్రసన్న కుమార్‌కు ఎస్‌జిఇ డిగ్రీ పట్టా ప్రదానం

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

డాక్టర్ వేమూరి ప్రసన్నకుమార్

రొంపిచర్ల మండలం అన్నవరం గ్రామానికి చెందిన సర్జికల్ గ్యాస్ట్రో ఎంటరాలజిస్ట్, హేపటోబిలియరీ సర్జన్ డాక్టర్ వేమూరి ప్రసన్న కుమార్ డిగ్రీ పట్టా పొంది నట్లు బుధవారం ఒక ప్రక టనలో తెలిపారు. బెంగళూరు లో జరిగిన రాజీవ్ గాంధీ యూనివర్సిటీ ఆఫ్ హెల్త్ సైన్సెస్ 27వ కాన్వొకేషన్‌లో సర్జికల్ గ్యాస్ట్రో ఎంటరాల జీలో (ఎస్‌జిఇ) డిగ్రీ పట్టా పొందినట్లు పేర్కొన్నారు. ఆయన ఏలూరు ఆయుష్ హాస్పిటల్ లో కన్సల్ట్ వైద్యు నిగా సేవలు అందిస్తూ పుట్టి పెరిగిన పల్నాడు ప్రాంత ప్రజలకు సేవలు అందించాలనే లక్ష్యంతో నరసరావు పేట డాక్టర్ యలవర్తి వరబాబు హాస్పిటల్ వేదికగా 5 నెలల నుండి బసవ గ్యాస్ట్రో, లివర్ ఇనిస్టిట్యూట్ నిర్వహిస్తున్నారు. రోగుల వద్ద ఎటువంటి నగదు తీసుకోకుండా ఉచితంగా మందులను సైతం పంపిణీ చేస్తున్నారు. వెనుకబడిన పల్నాడు జిల్లా ప్రజలకు మెరుగైన గ్యాస్ట్రో, లివర్ సంబంధిత వ్యాధులకు వైద్య సేవలు అందిం చడమే లక్ష్యమన్నారు. ఈ విజయాన్ని తన కుటుంబ సభ్యులు, ఉపాధ్యాయులు, గ్రామస్తులకు అంకితం చేస్తున్నట్లు తెలిపారు.

బొమ్మలకు రంగులు వేసిన చిన్నారులు

కొనసాగుతున్న వేసవి విజ్ఞాన శిబిరం

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

రొంపిచర్ల మండలంలో సంతగుడిపాడు, రొంపిచర్ల శాఖ గ్రంథాలయాలలో గత నెల 28 నుండి వేసవి విజ్ఞాన శిబిరాలు కొనసాగుతున్నాయి. మండలంలో సంతగుడిపాడు శాఖా గ్రంథా లయంలో 10వ రోజైన బుధవారం ప్రముఖ కవి, రయిత అచ్చుల సుబ్బారావు పర్యవేక్షణలో విద్యార్థులకు పుస్తక పఠనం, బొమ్మలకు రంగులు వేయడం కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రంథాలయాలకు వచ్చి పుస్తక పఠనం అలవాటు చేసుకోవాలని అన్నారు. ఇన్‌చార్జ్ గ్రంథాలయాధికారి కె.వెంకటరావు, విద్యార్థులు పాల్గొన్నారు.

మట్టి నమూనాలు సేకరిస్తున్న వ్యవసాయ అధికారులు

మట్టి నమూనాల సేకరణ

ప్రజాశక్తి-ఈపూరు

భూసార పరీక్షల కోసం మండలంలోని బోడెశంభునివారి పాలెం గ్రామంలో జిల్లా వనరుల కేంద్రం డిడిఏ మద్దినేని శివ కుమారి పర్యవేక్షణలో వ్యవసాయ శాఖ సిబ్బంది పొలంలో మట్టి నమూనాలను బుధవారం సేకరించినట్లు ఏఓ ఆర్ రామారావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్ కు ముందుగా భూసార పరీక్ష అనంతరం వాటి ఫలితాలు ఆధారంగా రైతులకు పొలంలో పోషక లోపాలు అధిగమించేం దుకు ఏ చర్యలు చేపట్టాలో రైతులకు వివరించారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఆయనతో పాటు వ్యవసాయ విస్తరణ అధికారి బండి అప్పారావు ఉన్నారు.

ఎవరికీ బాధ్యత లేదు.. సిబ్బందిపై కమిషనర్ ఆగ్రహం

ప్రజాశక్తి - చేబ్రోలు

ఒక్కరికి కూడా బాధ్యత లేదని సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేసిన పొన్నూరు మున్సిపల్ కమిషనర్ . పొన్నూరు పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణ లో అలింకో మరియు పురపాలక సంఘం సంయుక్తంగా శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. దివ్యాంగులు మరియు వయోవృద్ధులకు సహాయ ఉపకరణాలు ఎంపిక చేసేందుకు ఈ శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ శిబిర నిర్వహణ విధులలో భాగంగా సచివాలయ సంక్షేమ సిబ్బంది మరియు ఇతర సిబ్బంది సమయపాలన పాటించకపోవడంతో కమిషనర్ ఎం.రమేష్ బాబు అసహనాన్ని వ్యక్తం చేశారు. ఇంతమంది వయోవఅద్ధులు దివ్యాంగులు శిబిరానికి వస్తున్న పరిస్థితులలో వారి కంటే ముందుగా రావలసిన సిబ్బంది ఆలస్యంగా రావడం ఎంత వరకు కరెక్ట్ అని సిబ్బందిని ప్రశ్నించారు. నెల నెల జీతాలు తీసుకుంటూ పనిచేయటానికి ఏంటి సమస్య అని ప్రశ్నించారు. బాధ్యతగా వ్యవహరించాల్సిన సిబ్బంది ఇచ్చం ఇష్టం వచ్చినట్లు వచ్చి వెళ్లడం కాదని, మానిటరింగ్ అధికారులు పరిశీలించి ఇలాంటివి అనుమతించకూడదని అన్నారు. బాధ్యతాయుతంగా ప్రవర్తించాలని ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. శాఖాపరమైన చర్యలు తప్పవని అన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న కమిషనర్

మాట్లాడుతున్న ఏడి సువార్త

అర్హులందరికీ ఉపకరణాలు అందిస్తాం

ప్రజాశక్తి - చేబ్రోలు

అర్హులైన వారందరికీ సహాయ ఉపకరణాలు అందజేస్తామని జిల్లా డిజైబుల్ వెల్ఫేర్ ఏడి సువార్త అన్నారు. బుధవారం దివ్యాంగులు, వయోవృద్ధులకు సహాయ ఉపకరణాల ఎంపిక శిబిరం పొన్నూరు పట్టణం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో నిర్వహించారు. కమిషనరు యం.రమేష్ బాబు ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఏడి సువార్త మాట్లాడుతూ నెల రోజుల లోపు అర్హులైన అందరికీ ఈ ఉపకరణాలు అందజేయున్నట్లు తెలిపారు. హెచ్‌డబ్ల్యుయు ఓ.సతీష్, సచివాలయ వెల్ఫేర్, వైద్య సిబ్బంది మరియు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

నివాళులర్పిస్తున్న జెడ్పీ ఛైర్‌పర్సన్ హెనీ క్రిస్టీనా, ఉద్యోగులు

అల్లూరికి ఘన నివాళి

ప్రజాశక్తి-గుంటూరు

రవి అస్తమించని బ్రిటిష్ సామ్రాజ్యాన్ని గడగడలాడించిన పోరాటయోధుడు అల్లూరి సీతారామరాజు అని ఉమ్మడి గుంటూరు జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ కత్తెర హెని క్రిస్టినా అన్నారు. మన్యం వీరుడు అల్లూరి వర్ధంతి సందర్భంగా బుధవారం జిల్లా పరిషత్ మీటింగ్ హాల్లో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో ఎపి పంచాయతీరాజ్ మినిస్టీరియల్ ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర నాయకులు డాక్టర్ కూచిపూడి మోహన్‌రావు, ఏవో రత్నంబాబు, ఉద్యోగులు తోట ఉషాదేవి, నిర్మల భారతి నివాళులర్పించారు. .

ప్రజాశక్తి - కొల్లిపర

స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయము నందు అల్లూరి సీతారామరాజు వర్ధంతిని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీతారామరాజు స్వాతంత్రం కోసం చేసిన పోరాటాన్ని గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమములో మండల పరిషత్ అధ్యక్షులు భీమవరపు పద్మావతి సంజీవరెడ్డి, ఎంపిడిఒ వి.విజయ లక్ష్మి, ఏవో వి.ప్రతాపరెడ్డి, ఎస్ఎ బి.శ్రీనివాస మూర్తి మరియు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

నేడు రక్తదాన శిబిరం

ప్రజాశక్తి - తెనాలి

ప్రపంచ రెడ్ క్రాస్ దినోత్సవం, తల సేమియా దినోత్సవం సందర్భాలను పురస్కరించుకుని స్థానిక పాత ప్రభుత్వ వైద్యశాల ఆవరణలో గురువారం ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ తెనాలి శాఖ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహిస్తున్నట్లు కార్యదర్శి ముమ్మనేని భానుమతి బుధవారం తెలిపారు.

రాజధాని రైతుల ప్లాట్లను అభివృద్ధి చేయాలి

ప్రజాశక్తి - గుంటూరు

రాజధాని నిర్మాణానికి భూములు ఇచ్చిన రైతుల ప్లాట్లను వెంటనే అభివఅద్ధి చేసి వారికి అప్పగించాలని రైతు సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు జన్నా శివశంకర్, కంచుమాటి అజయ్‌కుమార్ డిమాండ్ చేశారు. రైతు సంఘం జిల్లా కమిటీ సమావేశం బుధవారం స్థానిక బ్రాడీపేటలోని సంఘం కార్యాలయంలో నిర్వహించారు. అనంతరం విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఈ ఏడాది అన్ని పంటలకూ ధరలు లేక రైతులు తీవ్ర సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నారన్నారు. పత్తికి తెగుళ్ల కారణంగా దిగుబడులు రాలేదన్నారు. మిర్చి ధరలు గతేడాది కంటే సగం కూడా దక్కలేదన్నారు. అనేక సార్లు రైతులు ఆందోళనలు చేసినా ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు. ప్రభుత్వం మిర్చికి ప్రకటించిన రూ.11,781ల ధరకు కూడా ఇంత వరకూ విధివిధానాలు రూపొందించలేదన్నారు. అలాగే అపరాల ధరలూ ఆశించిన స్థాయిలో లేవన్నారు. సాంప్రదాయ పంటలైన పత్తి, మిర్చిలో నష్టాలను అధిగమించటానికి ఈ ఏడాది జిల్లాలో అధికంగా పొగాకు సాగు చేశారన్నారు. కానీ గత సంవత్సరం రూ.20వేలు ధర ఉంటే ఈ ఏడాది కొనే వారే లేరన్నారు. అకాల వర్షంతో పాడయ్యే ప్రమాదం కూడా ఉందన్నారు. పొగాకు మొత్తం కొనుగోలు చేయాలని మంత్రి కంపెనీలను ఆదేశించినా ఎలాంటి స్పందనా లేదన్నారు. ప్రభుత్వమే బర్లీ పొగాను కొనుగోలు చేయాలన్నారు. సమావేశంలో సంఘం జిల్లా కమిటీ సభ్యుడు ఇమ్మడి రామారావు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న నాయకులు

గ్రంథాలయ అధికారికి వినతిపత్రం అందజేత

ప్రజాశక్తి - తాడేపల్లి

ఇటీవల ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయ పునర్వికాస ఉద్యమ వేదిక రాష్ట్రస్థాయి సదస్సులో చేసిన తీర్మానాలతో కూడిన వినతి పత్రాన్ని ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయ సంస్థ సంచాలకులు కృష్ణమోహన్‌కు బుధవారం ఉదయం విద్యా భవన్లో వారి చాంబర్లో కలిసి ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయ పునర్ వికాస ఉద్యమ వేదిక నాయకులు అందజేశారు. ఈ సందర్భంగా గ్రంథాలయ సంస్థ సంచాలకులు కృష్ణమోహన్ మాట్లాడుతూ ఈ వినతిపత్రంలోని విజ్ఞాపనలు చదివి రాష్ట్ర గ్రంథాలయ సంస్థ పక్షాన తీసుకోవాల్సిన చర్యల గురించి ఆలోచన చేస్తాం అని హామీ ఇచ్చారు . అలాగే ప్రతి సంవత్సరం రాజా రామ్మోహన్ రాయ్ ఫౌండేషన్ కలకత్తా వారి పుస్తకాల కొనుగోలు తాలూకా నిధులు విడుదలవిషయం చూడవలసిందిగా కూడా వేదిక సంచల సంచాలకుల దృష్టికి తీసుకు వెళ్లింది. ప్రభుత్వ పరంగా తీసుకోవాల్సిన అన్ని చర్యలు తీసుకుంటానని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉద్యమ వేదిక కన్వీనర్ వల్లూరి శివప్రసాద్, కె. లక్ష్మయ్య, పల్లవి వెంకటనారాయణ, చలపాక ప్రకాష్, నానా తదితరులు పాల్గొన్నారు.

వినపత్రం అందజేస్తున్న నాయకులు

అభివృద్ధి కార్యక్రమాలపై ఛైర్‌పర్సన్ దిశానిర్దేశం

ప్రజాశక్తి - తెనాలి

మున్సిపల్ ఛైర్ పర్సన్ తాడిబోయిన రాధిక బుధవారం పట్టణంలోని 23, 24, 25 వార్డులలో పర్యటించారు. కమిషనర్ బి.శేషన్న, వివిధ విభాగాల అధికారులతో కలిసి పర్యటించిన ఆమె వార్డులలో చేపట్టాల్సిన అభివృద్ధి కార్యక్రమాలపై దిశా నిర్దేశం చేశారు. 25 వ వార్డులోని పినపాడు హైలాండ్ పార్క్ ను సందర్శించిన ఆమె పార్కు అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. అలాగే 23, 24 వార్డులు చంద్రబాబు నాయుడు కాలనీ, పరిసర ప్రాంతాలలో మురుగునీటి సమస్య, స్థానికులు ఆమె దృష్టికి తెచ్చిన పలు సమస్యలపై తక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు తాడిబోయిన రామయ్య, పెద్దలంక లావణ్య, ఇంచార్జ్ ఎంఈ ఆకుల శ్రీనివాసరావు, అసిస్టెంట్ ఇంజనీర్ సునీల్ తదితరులు పాల్గొన్నారు.

వార్డు పర్యటనలో అధికారులతో మాట్లాడుతున్న ఛైర్‌పర్సన్

చేతిరాతపై విద్యార్థులకు అవగాహన

ప్రజాశక్తి - తుళ్లూరు

విద్యార్థులు చేతిరాతను ఎలా మెరుగుపరచుకోవాలో, పరీక్షలలో అక్షరాలను క్రమపద్ధతిలో, సరైన సైజులో ఎలా రాయాలనే అంశంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.మండలంలోని నెక్కల్లు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో బుధవారం విద్యార్థుల కోసం నిర్వహిస్తున్న వేసవి విజ్ఞాన శిబిరంలో క్యాలీ గ్రఫీ, చేతిరాత ఇంప్రూవ్ మెంట్ కార్యక్రమంలో హెచ్ ఎం ఆదినారాయణ మాట్లాడుతూ,పరీక్షలు రాసే విద్యార్థులు పాఠ్యాంశాలతో పాటు చేతిరాత విషయంలో కూడా శ్రద్ధ చూపాలన్నారు.బడిబాట కార్యక్రమంలో భాగంగా ఎన్ రోల్ మెంట్ డ్రైవ్ నిర్వహించారు. క్యాలీ గ్రఫీ టీచర్లు పి.శ్రీనివాసరావు, వై.నాగమణి, పి.దేవకి, ఎస్ఎంసి ఛైర్మన్ డి.అప్పారావు, గ్రామపెద్దలు పి.నాగ హుస్సేన్, టి.చిలకమ్మ పాల్గొన్నారు.

నివాళులర్పిస్తున్న సీపీఎం నాయకులు

పేదల పక్షపాతి యాకోబు

ప్రజాశక్తి - తాడేపల్లి

వ్యవసాయ కార్మిక సంఘం జెండా కింద పేదల కోసం పనిచేసే పేదల పక్షపాతిగా సప్పిడి యాకోబు నిలిచారని సిపిఎం నాయకులు నివాళులర్పించారు. బుధవారం సిపిఎం తాడేపల్లి పట్టణ కమిటీ నాయకులు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు సప్పిడి యాకోబు వర్ధంతి సభ నిర్వహించారు. ముందుగా యాకోబు చిత్రపటానికి సిపిఎం సీనియర్ నాయకులు వేముల దుర్గారావు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాటా డుతూ వ్యవసాయ కార్మికులు స్థితిగతులపై పనిచేయ టమే గాక నివాస ప్రాంతాల్లో పేదల సమస్యల పరిష్కారానికి కఅషి చేశారని కొనియాడారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలనులు అధికారులు దృష్టి కితీసుకెళ్లి అవి పరిష్కారం అయ్యేంత వరకు వెంటపడే వారిని చెప్పారు. ఈ కార్యక్ర మంలో సిపిఎం పట్టణ కార్యదర్శి బూరుగ వెంకటేశ్వర్లు, సుబ్బారెడ్డి, కోట బాబురావు, వై.బర్నబాస్, డి.వి. భాస్కర్ రెడ్డి, ఎం.డి.బాబ్జి తదితరులు పాల్గొన్నారు.

దీక్షల్లో పాల్గొన్న కార్మికులు

155 రోజులకు చేరిన దీక్షలు

ప్రజాశక్తి - తాడేపల్లి

ఎసిసి సిమెంట్ ఫ్యాక్టరీ కార్మికులు తమకు రావలసిన బకాయిల కోసం చేస్తున్న రిలే దీక్షలు బుధవారం నాటికి 155 రోజులకు చేరుకున్నాయి. దీక్షలో ఎ.విజయశ్రీ, బి.నవనీతం, ఎస్.కె.ఇమాంబి, వై.రమాదేవి, ఈ. శారమ్మ కూర్చున్నారు. దీక్షలను సిఐటియు తాడేపల్లి పట్టణ కార్యదర్శి వేముల దుర్గారావు, యూనియన్ నాయకులు కూరపాటి స్టీవెన్ ప్రారంభించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏసిసి సిమెంట్ ఫ్యాక్టరీ కార్మికుల సమస్య పట్ల ప్రభుత్వం ఉదా శీన వైఖరి సరికాదని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎం.ఆశీర్వాదం, డి.నాగేశ్వరరావు, డి.మాణిక్య రావు, పిచ్చయ్య, కె.అగ్గయ్య, వై సాంబయ్య, డి.భరత్, ఎస్.కె. సుభాని, టి.దుర్గా భవాని, డి.సువర్ణ కుమారి పాల్గొన్నారు.

నేడు ధ్వజస్తంభ ప్రతిష్ట మహోత్సవం

ప్రజాశక్తి - చేబ్రోలు

నేడు ధ్వజస్తంభ పున్ణప్రతిష్ట మహెూత్సవం: ఈవో అమర్నాథ్ గుంటూరు జిల్లా పొన్నూరు పట్టణంలో ప్రసిద్ధిగాంచిన శ్రీ సహస్ర లింగేశ్వరస్వామి, శ్రీ ఆంజనేయస్వామి దేవస్థానంలో ఈ నెల 8వ తేదీ గురువారం ధ్వజస్తంభ పున్ణప్రతిష్ట కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి గద్దె వెంకట అమర్నాథ్ తెలిపారు. ఈ పున:ప్రతిష్ట కార్యక్రమంలో భక్తులు వేలాదిగా పాల్గని తీర్థ ప్రసాదాలు స్వీకరించి స్వామివారి ఆశీస్సులు పొందాలని అమర్నాథ్ కోరారు.

రేపు బండారు ముత్యాలు వర్ధంతి

ప్రజాశక్తి- తాడేపల్లి

సిపిఎం తాడేపల్లి పట్టణ నాయకులు, క్యారీ కంపెనీ లో సిఐటియు యూనియన్ నాయకులు బండారు ముత్యాలు వర్ధంతి శుక్రవారం రైల్వే గేట్ సమీపంలోని ఆయన స్తూపం వద్ద నిర్వహిస్తున్నట్లు సిపిఎం పట్టణ కార్యదర్శి బూరుగ వెంకటేశ్వరరావు తెలిపారు. శుక్రవారం జరిగే బండారు ముత్యాలు వర్ధంతిసభను జయప్రదం చేయాలని కోరారు.

ఎగ్జిక్యూటివ్ పిటీషన్ల పరిష్కారానికి చర్యలు

ప్రజాశక్తి-గుంటూరు లీగల్

జిల్లాలో జులై 5న జరగబోయే లోక్అదాలత్‌లో ఎగ్జిక్యూషన్ పిటిషన్స్ ఎక్కువ సంఖ్యలో పరిష్కరించడానికి జిల్లా జడ్జి బి.సాయికళ్యాణ్ చక్రవర్తి ఆధ్వర్యంలో ఆర్థిక సంస్థలు, స్టేక్ హోల్డర్స్, కంపెనీ అడ్వకేట్లతో బుధవారం సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా వివిధ సంస్థల ప్రతినిధులతో మాట్లాడి వారి సహకారంతో కేసుల సత్వర పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యల గురించి వివరించారు. కంపెనీ మెంబెర్లు, కంపెనీ కౌన్సెల్స్ పూర్తిగా సహకరించి ఎక్కువ సంఖ్యలో కేసుల పరిష్కారానికి కృషి చేయాలని తెలిపారు. కార్యక్రమంలో నాల్గవ అదనపు జిల్లా జడ్జి ఆర్.శరత్‌బాబు, మూడవ అదనపు జిల్లా జడ్జి సి.హెచ్.వెంకటనాగ శ్రీనివాసరావు, రెండవ అదనపు జిల్లా జడ్జి వై.నాగరాజా, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి సయ్యద్ జియావుద్దీన్ , బార్ ప్రెసిడెంట్ వై.సూర్యనారాయణ ఫైనాన్సియల్ ఇన్స్టిట్యూషన్ ప్రతినిధులు శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్, శ్రీ రామ్ ట్రాన్స్‌పోర్ట్, మార్గదర్శి చిట్‌ఫండ్, కపిల్ చిట్‌ఫండ్, చలపతి ఫైనాన్స్ తదితరులు పాల్గొన్నారు.

మలినేని కాలేజీలో రేపు మెగా జాబ్‌మేళా

ప్రజాశక్తి-గుంటూరు

ప్రత్తిపాడు నియోజకవర్గం, పుల్లడిగుంటలోని మలినేని లక్ష్మయ్య మహిళా ఇంజినీరింగ్ కళాశాలలో ఆంధ్రప్రదేశ్ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఈనెల 9న నిర్వహిస్తున్న మెగాజాబ్‌మేళాను వినియోగించుకోవాలని ఎమ్మెల్యే బి.రామాంజనేయులు, కళాశాల చైర్మన్ డాక్టర్ మలినేని పెరుమాళ్లు కోరారు. బుధవారం కళాశాలలో జాబ్‌మేళా పోస్టర్‌ను ఆవిష్కరించారు. కళాశాల చైర్మన్ మాట్లాడుతూ ప్రత్తిపాడు ఎమ్మెల్యే కృషితో నిర్వహిస్తున్న ఈ జాబ్‌మేళాను అర్హత ఉన్న నిరుద్యోగ యువత వినియోగించుకోవాలని కోరారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈజాబ్ మేళాలో సుమారు 40కిపైగా ప్రముఖ కంపెనీలు పాల్గొంటాయని, సుమారు 1500 మందికి ఉపాధి అవకాశాలు కల్పిస్తారన్నారు. కావున ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్, డీన్‌లు, అధ్యాపకులు పాల్గొన్నారు.

పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే, కళాశాల చైర్మన్ తదితరులు



నిశ్శబ్ద మరణం నాటికలో సన్నివేశం

ఆకట్టుకున్న నిశ్శబ్ద మరణం నాటిక

ప్రజాశక్తి - ఏఎన్‌యు

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయ థియేటర్ ఆర్ట్స్ విభాగంలో బుధవారం నిశ్శబ్దమరణం అనే నాటకాన్ని ప్రదర్శించారు. డాక్టర్ ముత్తవరపు సురేష్ బాబు కళావేదిక పై దాదాపు 16 మంది కళాకారులు ఈ నాటిక ప్రదర్శించడం జరిగింది. నేడు నిశ్శబ్దంగా మానవ జీవితాన్ని కబళిస్తున్న మహమ్మారి డ్రగ్స్ మత్తుమందు గూర్చి ఆచార్య కృష్ణారావు నాటికను రచించారు. థియేటర్ ఆర్ట్స్ విభాగాధిపతి ఆచార్య ఎల్.వి నాగభూషణరావు దర్శకత్వంలో ప్రదర్శించారు. ఈ ప్రదర్శనను ఆశాంతం తిలకించిన ఇన్చార్జి విసి ఆచార్య గంగాధర రావు, ఇన్చార్జి రెక్టార్ రత్న షీలామణ ప్రస్తుతం ఉన్న డ్రగ్స్ అనే ఈవిల్ ని విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో ఒక సందేశాత్మకంగా ప్రదర్శించడం చాలా బాగుందని విద్యార్థి కళాకారులు అందర్నీ అభినందించారు. ముఖ్యంగా పేద మధ్య వర్గ విద్యార్థి కళాకారులు గ్రామీణ వాతావరణ నుంచి పట్టణ వాతావరణం లో ఉన్న కళాశాలలో చేరి విద్యను అభ్యసించి వారి భవితను తీసుకోవాల్సిన ఉన్న సమయంలో ఈ డ్రగ్స్ అనే మహమ్మారి వారి జీవితాలను బలి చేసుకోవడమే కాకుండా తల్లిదండ్రులు మరియు వారి బంధువులు యొక్క జీవితాన్ని కూడా ఫణంగా పెడుతున్నారని గ్రామంలోని అమాయకపు యువతులే కాక పట్టణ ప్రాంతాల్లో కూడా ఈ విధమైనటువంటి మహమ్మారి విచ్చలవిడిగా సంచరిస్తుందని ఎటువంటి పరిస్థితుల్లో కూడా డ్రగ్స్ అందుబాటులో తీసుకొచ్చే వారిని కానీ లేదా ఉపయోగించే వారితో కానీ ఎటువంటి సంబంధాలు పెట్టుకోకూడదని , అందుకు సహకరించిన వారికి కూడా చట్టరీత్య శిక్ష పడుతుందని తెలియజేసే ఈ నాటకాన్ని ఆశాంతం ఉద్వేగ భరితంగా కంటతడి పెట్టే విధంగాను నాటకం ఆకట్టుకుంది. ఇందులో రంగస్థల కళల శాఖకు సంబంధించిన మొత్తం 15 మంది కళాకారులు వారి మాస్టర్ ఆఫ్ పర్ఫార్మింగ్ ఆర్ట్స్ విద్యార్థులు చక్కగా ప్రదర్శించారు.

జిజిహెచ్‌కు రూ.85 లక్షల కంటి వైద్య పరికరాలు వితరణ

పరికరాలను ప్రారంభించిన కేంద్ర మంత్రి పెమ్మసాని

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

గుంటూరు ప్రభుత్వ ఆస్పత్రిలో రోగులకు మెరుగైన చికిత్సలు అందించేందుకు అన్ని విభాగాలను అభివృద్ధి చేస్తున్నట్టు కేంద్ర గ్రామీణాభివృద్ధి , కమ్యూనికేషన్స్ శాఖ సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ చెప్పారు. బుధవారం గుంటూరు ప్రభుత్వ ఆస్పత్రికి హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, జింకానా ప్రతినిధులు ఇచ్చిన రూ. 85 లక్షల విలువైన కంటి వైద్య పరికరాలను ప్రారంభించే కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. అత్యాధునిక మైన కంటి వైద్య పరికరాల కొనుగోలుకు హెచ్ డి ఎఫ్ సి బ్యాంక్ రూ. 65 లక్షలు, జింకానా ట్రస్ట్ బోర్డు ఛైర్మన్ త్రిపురనేని రవికుమార్ రూ. 20 లక్షలు విరాళం ఇచ్చారు. దీంతో ఈ వార్డులో రోగులకు మరిన్ని శస్త్రచికిత్సలు, ఇతర అవసరాలను తీర్చవచ్చునని మంత్రి తెలిపారు. అనంతరం ఆస్పత్రిలో టిడిపి నాయకులు వడ్లమాని హరిబాబు ఏర్పాటు చేసిన మజ్జిగ, మినరల్ వాటర్ ప్లాంట్లను ఆయన ప్రారంభించారు. జిల్లా కలెక్టర్ ఎస్. నాగలక్ష్మీ, రాష్ట్ర మాదిగ కార్పొరేషన్ ఛైర్‌పర్సన్ డాక్టర్ ఉండవల్లి శ్రీదేవి , శాసన సభ్యులు మహమ్మద్ నసీర్ అహ్మద్, బూర్ల రామాంజనేయులు , ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రమణ యశస్వి, డిప్యూటీ మేయర్ సజీలా, డాక్టర్ త్రిపురనేని రవికుమార్, గాదె వెంకటేశ్వరరావు, పోతురాజు సమత పాల్గొన్నారు.

ఎంఎల్‌హెచ్‌పిల సమ్మెకు సిఐటియు మద్దతు

ప్రజాశక్తి-గుంటూరు

ఎంఎల్‌హెచ్‌పిల సమ్మెకు మద్దతుగా మాట్లాడుతున్న బి.లక్ష్మణరావు

యంఎల్‌హెచ్‌పిల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించాలని సిఐటియు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు బి.లక్ష్మణరావు, వై.నేతాజి కోరారు. కలెక్టరేట్ ఎదుట ఏర్పాటు చేసిన సమ్మె శిబిరాన్ని బుధవారం సిఐటియు నాయకులు సందర్శించి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏ ప్రభుత్వాలు అధికారంలో ఉన్నా క్రింది స్థాయి ఉద్యోగుల సమస్యల పరిష్కారంలో చొరవ చూపట్లేదన్నారు. ఆరేళ్ల సర్వీసు ఉంటే రెగ్యులర్ చేస్తామని ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని, గతంలో నేషనల్ హెల్త్‌మిషన్‌లోని అన్ని కేడర్లకు 23 శాతం వేతనాలు పెంచే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఈపిఎఫ్ సౌకర్యం కల్పించాలని, క్లినికల్ అద్దెలు చెల్లించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే గ్రామీణ ప్రాంతాలలో వైద్య సేవలకు ఇబ్బంది కలగకుండా ఉండేందుకు మిడ్‌లెవెల్ హెల్త్ ప్రొవైడర్స్‌తో చర్చలు జరిపి సమస్యలు పరిష్కరించాలని కోరారు. మే20వ తేదీన అన్ని కేంద్ర కార్మిక సంఘాల ఆధ్వర్యంలో లేబర్ కోడ్స్‌కు వ్యతిరేకంగా కనీస వేతనాలు, సమాన పనికి సమాన వేతనం, ఉద్యోగ భద్రత వంటి అంశాలతో పాటు కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ వ్యవస్థను రద్దు చేయాలని జరిగేట టువంటి న్యాయమైన పోరాటంలో అందరూ కలిసి రావాలని పిలుపునిచ్చారు. సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి దండా లక్ష్మీనారాయణ, ట్రాన్స్‌పోర్ట్ రంగం నగర నాయకులు షేక్ ఖాసిం షహీద్‌లు మద్దతు తెలియజేశారు.

ఇన్నర్ రింగ్‌రోడ్డు పెండింగ్ పనులపై కదలిక

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

నిర్మాణాల తొలగింపును పరిశీలించిన కేంద్ర మంత్రి చంద్రశేఖర్

గుంటూరు ఆటోనగర్ నుంచి పేరేచర్ల వరకు నాలుగు దశల్లో నిర్మించనున్న మహాత్మా గాంధీ ఇన్నర్ రింగు రోడ్డు ఫేజ్-3 పెండింగ్ పనులను వేగంగా చేపట్టి అందుబాటులోకి తీసుకొస్తామని కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ తెలిపారు. బుధవారం ఇన్నర్ రింగ్ రోడ్డు ఫేజ్-3 పనులను స్వర్ణ భారతీనగర్ ప్రాంతంలో పెమ్మసాని చంద్రశేఖర్ పరిశీలించారు. చంద్రశేఖర్ మాట్లాడుతూ పేరేచర్ల నుంచి పలనాడు వైపునకు వెళ్లడానికి ఈ ఇన్నర్ రింగ్ రోడ్డు ప్రధాన రహదారిగా ఉపయోగపడు తుందన్నారు. 10 - 14 ఏళ్ల క్రితం పల్నాడు నుంచి వచ్చే ట్రాఫిక్ గుంటూరు సిటీ బయట నుంచి వెళ్లే విధంగా ప్లాన్ చేసి డిజైన్ చేసిన రహదారి ఇదని పేర్కొన్నారు. ఇన్నర్ రింగ్ రోడ్ ప్రభావిత భవనాలకు స్ట్రక్చరల్ నష్ట పరిహారం చెల్లించాల్సినవి ఇంకా ఉండగా త్వరలోనే పూర్తి నిర్మాణానికి రహదారి సిద్ధం అవుతుందన్నారు. స్థలం కోల్పోయిన ప్రతీ ఒక్కరికి నెలకు రూ.10 వేల చొప్పున నష్టపరిహారం ఇప్పటికే అందించ బడిందని, త్వరలోనే టెండర్లను పిలిచి నిర్మాణాలు ప్రారంభింపజేసేలా ప్రయత్నం చేస్తామన్నారు. ఈ ఇన్నర్ రింగ్ రోడ్ కొత్తగా రాబోయే ఔటర్ రింగ్ రోడ్డుకు కూడా అనుసంధానంగా ఉంటుందన్నారు. మేయర్ కోవెలమూడి మాట్లాడుతూ గుంటూరు నగరంలో పెండింగ్ లో ఉన్న అభివృద్ధి పనులను ప్రజా అవసరాల మేరకు టైం లైన్ పెట్టుకొని వేగంగా చేయడానికి కృషి చేస్తున్నామన్నారు. ఇన్నర్ రింగ్ రోడ్డు వలన గుంటూరు నగరానికి ట్రాఫిక్ సమస్య తగ్గడమే కాకుండా పల్నాడు ప్రాంతం నుండి విజయ వాడ వైపు వెళ్ళే వారికి దూరం కూడా తగ్గుతుందన్నారు. ఇన్నర్ రింగ్ రోడ్ పనులను వేగంగా చేపట్టడానికి జీఎంసీ వైపు నుండి ప్రత్యేక దృష్టి సారిస్తామని తెలిపారు. కమిషనర్ శ్రీనివాసులు మాట్లాడుతూ ఇన్నర్ రింగ్ రోడ్ ఫేజ్-3 పూర్తికి పెండింగ్ లో ఉన్న ప్రాంతంలో ఖాళీ స్థలాలతో కలిపి 385 ఆస్తులు ప్రభావితం అవుతాయని, వాటిలో 340 బి.ఫారాలు, ఆక్ర మణలు ఉన్నాయన్నారు. ఇప్పటికే మానవతా దృక్పథంతో బి.ఫారాలు, ఆక్రమణ దారులకు నిర్మాణ నష్ట పరిహారాన్ని తొలి విడతగా 128 మందికి ఇచ్చామని, త్వరలో మిగిలిన వారికి కూడా ఇంజినీరింగ్ అధికారులు నష్ట పరిహార అంచనాలు పూర్తి చేశాక ఇస్తామని తెలిపారు. ఎంఎల్ఏ మాట్లాడుతూ 12 కిలోమీటర్ల ఇన్నర్ రింగ్ రోడ్డులో కేవలం 910 మీటర్లను విస్తరణ చేయకపోవడం వలన మిగిలిన రోడ్డు ఏర్పాటు చేసినప్పటికీ ఉప యోగంలో లేకుండా ఉందన్నారు. ఇన్నర్ రింగ్ రోడ్డు పూర్తి అయితే పేరేచర్ల నుండి నగరంలోకి రాకుండా నేరుగా కాకాని రోడ్ జాతీయ రహదారికి వెళ్ళడానికి వీలవుతుందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఇన్నర్ రింగ్ రోడ్ పనులను పూర్తి చేయడానికి పూను కున్నామన్నారు. ఎమ్మెల్యే బి. రామాంజ నేయులు, ఇండస్ట్రియల్ కార్పొరేషన్ చైర్మన్ డేగల ప్రభాకర్, కార్పొరేటర్లు బి.స్మిత పద్మజ, వై.సాంబిరెడ్డి, సిటీ ప్లానర్ రాంబాబు, ఏసిపి రెహ్మాన్, సిఐడిపి ఎస్ఈ భాస్కర్ పాల్గొన్నారు.